

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 11, ఆగస్టు 2026 16 పేజీలు



2లో

మున్సిపల్ ఆదాయానికి కిరాయి గండి!

ఆరేళ్లుగా బాడుగ చెల్లించని వ్యాపారులు.. సెట్‌బ్యాక్ స్థలంలో అక్రమంగా షట్టర్లు

రూ.42 లక్షలకు పైగా బకాయిలు.. వసూళ్లలో అధికారుల అలసత్వం?

పేదలపై పన్నుల భారం.. వ్యాపారుల బకాయిలపై మాత్రం మౌనం!

ఖాళీ చేయించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పట్టణ ప్రజల డిమాండ్

చొప్పదండి, ప్రభాతవార్త: మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని సమకూర్చడంలో అధికారులు ఒకవైపు లక్ష్యాలు నిర్దేశించుకుంటుండగా.. మరోవైపు పట్టణంలో మునిసిపల్ స్థలాల్లో వ్యాపారాలు నిర్వహి స్తున్న కొందరి నుంచి కిరాయి వసూలు చేయడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం నెలకొందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏళ్ల తరబడి బకాయి లు పేరుకుపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవ డంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాల నుంచి ఇంటి పన్నులు, ఇతర రకాల పన్నులను కఠినంగా వసూలు చేస్తున్న అధికారులు.. మునిసిపాలిటీకి రావాల్సిన కిరాయి విషయంలో ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



2లో

జమ్మికుంట /హుజురాబాద్, ప్రభాత వార్త: కమలాపూర్‌లో జరిగిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రుల తీరుపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చొద్దని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లకు ఆయన హితవు పలికారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టండి..

రాజకీయాలు వద్దు...

మంత్రులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫైర్



16లో

కొండగట్టు అంజన్న సేవలో ప్రముఖ గాయని మంగ్లీ

ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లొద్దు..

పోలీసుల సూచనలు పాటించాలి

పర్యాటకుల భద్రతకు పటిష్ఠ చర్యలు

మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్ వద్ద ఎస్పీ మహేష్ బి.గితే పరిశీలన

చిన్నారులు, కుటుంబాల భద్రతపై ప్రత్యేక దృష్టి



2లో

తంగళ్లపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త): మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్ అందాలను వీక్షించేందుకు వచ్చే పర్యాటకుల భద్రతకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులను ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లి గ్రామ శివారులోని మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్ ప్రాంతాన్ని సోమవారం ఆయన పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. పర్యాటకుల రద్దీ, ప్రాంతంలోని పరిస్థితులు, భద్రతా పరమైన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం...

వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

రైతులు పంట మార్పిడి చేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా



ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లొద్దు..

పోలీసుల సూచనలు పాటించాలి

పర్యాటకుల భద్రతకు పటిష్ఠ చర్యలు

మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్ వద్ద ఎస్పీ మహేష్ బి. గితే పరిశీలన

చిన్నారులు, కుటుంబాల భద్రతపై ప్రత్యేక దృష్టి

తంగళ్లపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త): మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్ అందాలను వీక్షించేందుకు వచ్చే పర్యాటకుల భద్రతకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులను ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లి గ్రామ శివారులోని మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్ ప్రాంతాన్ని సోమవారం ఆయన పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. పర్యాటకుల రద్దీ, ప్రాంతంలోని పరిస్థితులు, భద్రతా పరమైన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా బ్యాక్‌వాటర్ పరిసరాల్లో పర్యాటకుల రాకపోకలు, ప్రమాదకర ప్రాంతాలు, నీటి ప్రవాహ పరిస్థితులను పరిశీలించారు. పర్యాటక ప్రాంతంగా ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా సెలవు రోజులు, వారాంతాల్లో పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.

నిరంతరం పెట్రోలింగ్

బ్యాక్‌వాటర్ పరిసరాల్లో పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. పర్యాటకులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను గుర్తించి అక్కడ భద్రతా చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ హెచ్చరికలు ఏర్పాటు చేయడంతో పాటు పర్యాటకులు అటువైపు వెళ్లకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ

కుటుంబాలతో కలిసి వచ్చే పర్యాటకుల్లో చిన్నారుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ



సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ఒంటరిగా వదిలి పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీటి ప్రాంతాల్లో పిల్లలు ప్రమాదవశాత్తు జారిపడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

హెచ్చరికలను పట్టించుకోకపోతే ప్రమాదమే

బ్యాక్‌వాటర్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వచ్చే పర్యాటకులు అత్యుత్సాహానికి పోవద్దని ఎస్పీ సూచించారు. పోలీసు అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. నీటి ప్రాంతాలకు దూరంగా ఉండటంతో పాటు ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేశారు. ఫొటోలు, సెల్ఫీల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని సూచించారు.

సరదా.. విషాదంగా మారొద్దు

పర్యాటక ప్రాంతాలకు వచ్చే సమయంలో భద్రతా నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. క్షణిక సరదా కోసం చేసే నిర్లక్ష్యపు చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా నీటిలోకి దిగడం, లోతైన ప్రాంతాలకు వెళ్లడం, ప్రమాదకర ప్రదేశాల్లో నిలబడి ఫొటోలు తీసుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.పర్యాటకుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, అందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పర్యాటకులు కూడా పోలీసులకు సహకరించి సూచనలు పాటిస్తే ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పర్యాటక ప్రాంతాన్ని సురక్షితంగా ఉంచవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచారి, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టండి..

రాజకీయాలు వద్దు...

మంత్రులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫైర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: కమలాపూర్‌లో జరిగిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రుల తీరుపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చొద్దని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లకు ఆయన హితవు పలికారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు అందించే ఈ వేదికపై అబద్దాలు కాకుండా, ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

మౌలిక వసతులు, ఆర్థిక సాయం అందించాలి...

కేవలం ప్రారంభోత్సవాలు చేసి చేతులు దులుపుకోకుండా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని మంత్రులను ఎమ్మెల్యే కోరారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, విద్యుత్, రోడ్ల సదుపాయాలు వెంటనే కల్పించాలన్నారు. ఇంకా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఇళ్లు దక్కిన లబ్ధిదారులకు చిన్నచిన్న పనులు చేసుకునేందుకు వీలుగా రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం...

వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలి....

రైతులు పంట మార్పిడి చేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో, రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నీరు ఎక్కువగా అవసరమయ్యే వరి సాగుకు బదులు ప్రత్యా మ్నాయ పంటలు సాగు చేయాలని తెలిపారు. ఈ దిశగా వ్యవసాయ అధికారులు రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సుమారు 3 లక్షల 44 ఎకరాల సాగు విస్తీర్ణం ఉందని, అన్ని పంటలూ కలిపి ఇప్పటివరకు 2 లక్షల 86 వేల ఎకరాల్లో సాగు ప్రారంభమైందని తెలిపారు. ఇందులో కేవలం వరి మాత్రమే 2 లక్షల 21 వేల ఎకరాల్లో నాట్లు వేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగతా సాగు భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంట సాగు



చేయ వద్దని కోరారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం మరింత తగ్గే అవకాశం ఉందని, ఇప్పటికీ భూగర్భ జలాలు ఆశాజనకంగా లేవని, చెరువులు కుంటల్లో నీరు అంతంత మాత్రమే ఉండడం వల్ల వరి సాగు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అందువల్ల వరికి బదులు గా పప్పు దినుసులు, నూనె గింజలు, తృణ ధాన్యాలు వంటివి సాగు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని పండించవచ్చని, వీటికి మార్కెట్లో డిమాండ్‌తో పాటు ధర కూడా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొత్తం మొక్కజొన్న పంటను రైతుల నుండి ప్రభుత్వం విజయవంతంగా కొనుగో లు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ పంటలకు అవస రమైన వాతావరణ పరిస్థితులు, విత్తనాల నిల్వ, నేల రకం తదితర సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామసభలు, రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఆవశ్యకతను రైతులకు వివరించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులకు అన్ని విధాల వ్యవసాయ అధికారులు సహకరిస్తారని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఎదురవు తున్న సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

మున్సిపల్ ఆదాయానికి కిరాయి గండి!

మొదటిపేజీ తరువాయి

పంచాయతీ కాలంలో ఏర్పాటు

చొప్పదండి పట్టణంలో గతంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వ స్థలాల్లో వ్యాపారాలు చేసుకునేందుకు టేలాలు ఏర్పాటు చేశారు. పిల్లర్లు నిర్మించి షట్టర్లు ఏర్పాటు చేసి వ్యాపారులకు కేటాయించినట్లు స్థానికులు చెబుతున్నారు. తొలినాళ్లలో కొంతకాలం కిరాయి చెల్లించిన వ్యాపారులు ఆ తర్వాత బకాయిలు చెల్లించడం నిలిపివేశారని ఆరోపిస్తున్నారు. దీంతో ఏళ్లుగా కిరాయి బకాయిలు పేరుకుపోతున్నాయని పేర్కొంటున్నారు.

సెట్‌బ్యాక్‌లో 40 షట్టర్లు?

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు సంబంధించిన సెట్‌బ్యాక్ స్థలాన్ని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా దాదాపు 40 షట్టర్లు నిర్మించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని వినియోగించుకుంటూ వ్యాపారం చేసుకుంటున్నప్పుడు మునిసిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని మాత్రం చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ఒక్కో షట్టర్‌కు రూ.3 వేలుగా తీర్మానం

మునిసిపాలిటీకి ఆదాయం సమకూర్చే ఉద్దేశంతో గత పాలకవర్గం సుమారు మూడేళ్ల క్రితం ఒక్కో షట్టర్‌కు నెలకు రూ.3 వేల చొప్పున కిరాయి వసూలు చేయాలని తీర్మానించినట్లు సమాచారం. ఈ లెక్కన దాదాపు 40 షట్టర్ల నుంచి నెలకు రూ.1.20 లక్షల వరకు, ఏడాదికి సుమారు రూ.14.40 లక్షల ఆదాయం మునిసిపాలిటీకి రావాల్సి ఉంటుంది.అయితే తీర్మానం జరిగిన తర్వాత కూడా వ్యాపారులు క్రమం తప్పకుండా కిరాయిలు చెల్లించలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రారంభంలో ఒకటి రెండు నెలలు చెల్లించి ఆ తర్వాత నిలిపివేశారని ఆరోపిస్తున్నారు. దీంతో మూడేళ్ల కాలానికి సుమారు రూ.42 లక్షలకు పైగా మునిసిపాలిటీకి రావాల్సిన ఆదాయం బకాయిగా మిగిలిపోయిందని పేర్కొంటున్నారు.

ఆదాయం అవసరం.. వసూళ్లపై నిర్లక్ష్యం ఎందుకు?

మునిసిపాలిటీలో సిబ్బంది జీతాలు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతులకు నిధుల కొరత ఉందని అధికారులు తరచూ చెబుతున్నారని పట్టణ ప్రజలు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో పన్నుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్న అధికారులు.. మునిసిపల్ స్థలాలను వినియోగించుకుంటున్న వ్యాపారుల నుంచి రావాల్సిన కిరాయిలను ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.పన్ను చెల్లించకపోతే నోటీసులు.. బకాయి ఉంటే చర్యలు అంటూ సామాన్యులపై ఒత్తిడి తెస్తున్న అధికారులు.. లక్షల రూపాయల కిరాయి బకాయిల విషయంలోనూ అదే నిబంధనను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

షట్టర్లు.. ప్రైవేటు కిరాయిలు!

ప్రభుత్వ స్థలంలో నిర్మించిన షట్టర్లను కొందరు వ్యాపారులు ఇతరులకు ప్రైవేటుగా కిరాయికి ఇస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మునిసిపాలిటీకి కిరాయి చెల్లించకుండా.. అదే స్థలాన్ని ఇతరులకు అద్దెకు ఇచ్చి ఆదాయం పొందడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మరోవైపు తక్కువ మొత్తానికే షట్టర్లు కిరాయికి ఇవ్వాలని కొందరు వ్యాపారులు కోరుతుండగా.. తాము నెలకు రూ.3 వేల చొప్పున కిరాయి చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పలువురు పట్టణ ప్రజలు బహిరంగంగా చెబుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో మునిసిపాలిటీకి ఆదాయం సమకూర్చే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బకాయిదారులను తొలగించి.. కొత్త వారికి అవకాశం ఇవ్వాలి

ఏళ్ల తరబడి కిరాయి చెల్లించని వ్యాపారులపై మునిసిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బకాయిలను పూర్తిగా వసూలు చేయడంతో పాటు.. కిరాయి చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం షట్టర్లను ఖాళీ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.ఖాళీ చేసిన షట్టర్లను పారదర్శక విధానంలో అర్హులైన కొత్త వ్యాపారులకు కేటాయిస్తే మునిసిపాలిటీకి క్రమం తప్పకుండా ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

ఇప్పటికైనా చర్యలు తీసుకునేనా?

ప్రభుత్వ స్థలాలు, మునిసిపల్ ఆస్తులు ప్రజల ఆస్తులేనని.. వాటి ద్వారా వచ్చే ఆదాయం కూడా పట్టణ అభివృద్ధికే వినియోగించాల్సి ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. లక్షల రూపాయల బకాయిలు పేరుకుపోయే వరకు వేచి చూడకుండా తక్షణమే వసూళ్ల ప్రక్రియ చేపట్టాలని కోరుతున్నారు.పేదల నుంచి పన్నులు వసూలు చేయడంలో చూపుతున్న శ్రద్ధను మునిసిపాలిటీకి రావాల్సిన కిరాయిల వసూళ్లలోనూ చూపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బకాయిలను గుర్తించి నోటీసులు జారీ చేయడంతో పాటు, చెల్లింపులకు గడువు విధించి, ఆ తర్వాత కూడా స్పందించని వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మునిసిపల్ ఆదాయానికి గండి పడకుండా పాలకవర్గం, అధికారులు తక్షణమే స్పందించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజా కార్మిక వ్యతిరేకి బిజెపిని ఓడించాలి: కలివేన శంకర్

. ఓదెల,ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపైన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా క్షేత్రంలో నిలదీయడానికి ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నారు ఈ ప్రజా చైతన్య యాత్ర ఓదెల మండలంలో పోత్కపల్లి గ్రామంలో నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ పాల్గొని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతోన్మాదుల ప్రభుత్వం కేంద్రంలో అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై సోమవారం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రజా చైతన్య యాత్రను సుల్తానాబాద్ లో ప్రారంభించారు అలాగే ఓదెల మండలంలో మండల కార్యదర్శి కోడం స్వామి ఆధ్వర్యంలో ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నారని కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం మూడుసార్లు ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపైన మైనార్టీల పైన తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి ఏదైతే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసినటువంటి దాన్ని అపాష్ పాల్ చేసేందుకు దాన్ని మార్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ప్రజాస్వామ్య దేశంలో ఏం మాట్లాడే హక్కు లేకుండా చేస్తుంది కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతే అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెడుతున్నారని 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరములు దేశాన్ని పరిపాలించినది కొంత మేరకు ప్రజాస్వామ్య మతాల విలువలకు వివిధ సంస్కృతులకు గౌరవించే పద్ధతులకు సెక్యూర్ విధానాన్ని పాటించిందని ఆ మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ కూటమితో కాంగ్రెస్ అధికారం వచ్చినప్పుడు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, అలాగే అడవి హక్కుల చట్టాలను తీసుకువచ్చింది త్రిపురలో, కేరళలో ప్రజలకు అనుకూలంగా ప్రభుత్వాలు పరిపాలించడం జరిగింది ఇప్పుడు



కేరళలో విద్య పూర్తిగా సామాన్యులకు అందుబాటులో ఉండి 100 విద్యావంతుల ను చేసిన రాష్ట్రం అక్కడ జీవించే ప్రతి పౌరునికి అవసరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్న ప్రభుత్వాన్ని ఊడగొట్టడం కోసం అనేక ప్రయత్నాలు చేసి ఊడగొట్టారు ప్రభుత్వాలు లేకపోవచ్చు సీట్లు లేకపోవచ్చు కానీ ఈ విశేషమైన విషయంలో భారత కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషిస్తున్నది మతోన్మాదాన్ని ముక్కలకు తాడువేసి అదుపు చేసే శక్తి ఒక కమ్యూనిస్టుకే తప్ప మరి ఎవరికి సాధ్యం కాదని అన్నారు ఎర్రజెండా పార్టీలు క్షీణించి పోయాయని మతోన్మాదులు పెట్రేగి పోతున్నారు వారిని గద్దె దించేందుకే సిపిఐ ఈ రకమైన కార్యక్రమాలు చేపడుతున్నది దీని ద్వారా మా శక్తి మేరకు ఈ రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ తోపాటు శిలీల ఎర్రజెండా పార్టీలను అన్నిటిని ఐక్యత పరుస్తూ ఇవాళ మతోన్మాదులను గద్దె దింపాలనే లక్ష్యంతో ఎందుకు అంటే కార్మిక చట్టాల కోసం పూర్వం కార్మికుల హక్కులను ఎనిమిది గంటల పని దినాలను పోరాటం తోటి సాధించుకున్నారని వాటి హక్కులను కూడికరించి కుదించి కార్మిక వర్గాన్ని అస్చివేసే ప్రయత్నాలు చేస్తున్నది, అలాగే అన్నం పెట్టే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించటానికి ప్రజలు ఆలోచించాలని కోరుతున్నాం వ్యవసాయ కూలీల పరిస్థితి ఇలా ఉంది అదృష్టం బాగుంది ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి వర్షాలు వచ్చి బతికి బయటపడుతున్నడు తప్ప ఈ వర్షాలు రాకుండా ఉండి ఉంటే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టక కమిషన్ల కోసం కాలేశ్వరం ప్రాజెక్టు ను ప్రభుత్వం చేసినటువంటి అవకతవకలను నెత్తినేసుకొని దేశంలోనే ఓ ప్రచారం చేసేవాడు ఆనాడు తుమ్మిడి హట్టి నీ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అంబేద్కర్ సుజన స్రవంతి పేరుమీద ఆ ప్రాజెక్టు ప్రారంభించి 71 కిలోమీటర్ల గ్రావిటీ ద్వారా కాలువల ద్వారా నీళ్లు తీసుకురావాలని చేస్తే కమిషన్లకు కోసం కక్కృతి పడి కాలేశ్వరం ప్రాజెక్టు తీసుకువచ్చింది ఉత్తర తెలంగాణకే హామీ తలపెట్టిన ఈ ప్రభుత్వాలను ఏ మనలో ప్రజలే తెలుసుకోవాలని కమ్యూనిస్టు ఈ దేశంలో కొవ్వొత్తుల కరిగిపోతున్నామని ప్రాణ త్యాగాలు చేస్తున్నాం హక్కుల కోసం కొట్లాడుతున్నాం అందుకోసమే ఇవాళ ఈ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ఈ ప్రచార జాతవలన సిపిఐ పార్టీ గడపగడపకు ప్రచారం చేసి మతోన్మధులు ఈ రాజ్యాన్ని ఏలడానికి వీలు లేదు అందుకని సెక్యులర్ పార్టీలు రాజ్యాధికారం రావాలి ప్రజలకు అనుకూలంగా పాలకులు ఉండాలని అందుకనే ఈ ప్రయాణం కొనసాగుతున్నదని దీనికి ప్రజల ఆశీస్సులు ఉండాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు అలాగే సెప్టెంబర్ 1న లక్షలాది మందితో ఢిల్లీ రాంలీలా మైదానంలో జరుగు భారీ బహిరంగ సభను పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అభిమానులు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,సహాయ కార్యదర్శి గోశిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి ఎజ్జే రాజయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, కే కనకరాజు మార్కాపూర్ సూర్య రమక్క ప్రీతం సాయి,మండల కార్యదర్శి కోడం స్వామి, సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి (గవస్కర్) వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు సూత్రాల స్వామి సమ్మెట నాగేందర్ పల్లె గట్టయ్య తాళ్లపల్లి వెంకటరాజు రంగు శంకరయ్య తుమ్మ సదయ్య పల్లె హర్ష సాయి

లేబర్ కోడ్‌లపై సింగరేణి సెగ!

గోదావరిఖని, ప్రభాతవార్త:

....కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను తొలగించి అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లపై సింగరేణి కార్మిక సంఘాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులు, ఉద్యోగ భద్రత, సామూహిక బేరసారాల హక్కులకు కొత్త చట్టాలు విఘాతం కలిగిస్తాయని సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లేబర్ కోడ్‌ల అమలుతో సింగరేణిలో శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు, నిర్దిష్ట కాలపు ఉద్యోగాలు పెరిగే ప్రమాదం ఉందని, అంతిమంగా సంస్థ ప్రైవేటీకరణకు బాటలు పడతాయని ఆరోపిస్తున్నారు.హైర్ అండ్ ఫైర్‌తో భయంకొత్త కార్మిక చట్టాల్లో యాజమాన్యాలకు ఉద్యోగులను నియమించడం, తొలగించడం సులభతరం చేసే నిబంధనలు ఉన్నాయని కార్మిక సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటివరకు వివిధ కార్మిక చట్టాల ద్వారా పొందిన ఉద్యోగ భద్రతకు ఇది విఘాతం కలిగిస్తుందని పేర్కొంటున్నాయి. ముఖ్యంగా బొగ్గు గనుల వంటి ప్రమాదకర రంగంలో ఉద్యోగ భద్రత తగ్గితే కార్మికులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని చెబుతున్నాయి.సమ్మె హక్కుపైనా ఆంక్షలా?కార్మిక సమస్యల పరిష్కారానికి సమ్మె, సామూహిక బేరసారాలు కీలకమని సంఘాలు పేర్కొంటున్నాయి. అయితే కొత్త లేబర్ కోడ్‌లలో సమ్మెకు సంబంధించిన నిబంధనలు కఠినతరం కావడంతో కార్మికులు తమ సమస్యలపై సమిష్టిగా గళం వినిపించే అవకాశం తగ్గుతుందని నాయకులు అంటున్నారు. యాజమాన్యంతో చర్చల ద్వారా హక్కులు సాధించుకునే



సామూహిక బేరసారాల వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శాశ్వత ఉద్యోగాలకు గండం?నిర్దిష్ట కాలపు ఉద్యోగ విధానం విస్తరిస్తే శాశ్వత ఉద్యోగాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. కాంట్రాక్టు, ఫిక్సెడ్ టర్మ్ ఉద్యోగాలు పెరిగితే కార్మికులకు లభించే దీర్ఘకాలిక ప్రయోజనాలు, సామాజిక భద్రత తగ్గే ప్రమాదం ఉందని పేర్కొంటున్నాయి. గనుల్లో అనుభవజ్ఞులైన శాశ్వత కార్మికుల స్థానంలో తాత్కాలిక సిబ్బంది పెరిగితే భద్రతా ప్రమాణాలపైనా ప్రభావం పడవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సింగరేణి ప్రైవేటీకరణ



భయాలుబొగ్గు రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు, ప్రైవేటు సంస్థలకు అవకాశాలు కల్పించే విధానాలు సింగరేణిపై ప్రభావం చూపుతాయని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అంటున్నారు. లేబర్ కోడ్‌ల అమలు కూడా అదే దిశలో మరో అడుగుగా మారుతుందని ఆరోపిస్తున్నారు. సింగరేణి సంస్థను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తూ కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రతను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.నల్ల బ్యాడ్జీలతో నిరసలేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఉద్యోగులు, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పలుచోట్ల సమ్మె సైరన్లు మోగిస్తూ కొత్త కార్మిక చట్టాలపై వ్యతిరేకత వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు.కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొత్త లేబర్ కోడ్‌లను పునఃసమీక్షించాలని, సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ భద్రతకు భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

నేరాలు-దారుణాలు

ఆస్తి కోసం వేధింపులు.. మహిళ ఆత్మహత్య ఇద్దరిపై కేసు నమోదు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ఆస్తి కోసం వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మెట్‌పల్లి శివారులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గాజులపేటకు చెందిన జక్కం రాజు (50) భార్య వీరమణి (40) ఈ నెల 8న మధ్యాహ్నం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది.



ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, బంధువులు చుట్టుపక్కల వెతికినా కనిపించకపోవడంతో మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో సోమవారం వీరమణి ఆచూకీ కోసం గాలిస్తుండగా మెట్‌పల్లి శివారులోని జక్కం రాజుకు చెందిన వ్యవసాయ బావిలో మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని వీరమణిదిగా గుర్తించారు.వీరమణి భర్త, కుమారుడు మృతి చెందడంతో ఒంటరిగా ఉండేదని, ఆమె బాగోగులు చూసుకుంటామని చెప్పి ఆమె చెల్లెలు గంగమణి, జక్కం రాజు కలిసి కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిస్టాపూర్ నుంచి మెట్‌పల్లికి తీసుకువచ్చారని పోలీసులు తెలిపారు. కొంతకాలంగా ఆస్తి విషయంలో వీరమణిని గంగమణి, జక్కం రాజు వేధించేవారని ఆమె తమ్ముడు తోట బాలరాజు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఈ వేధింపులు భరించలేకనే వీరమణి ఆత్మహత్యకు పాల్పడినట్లు బాలరాజు తన స్టేట్‌మెంట్‌లో ఆరోపించినట్లు పోలీసులు తెలిపారు. అతని ఫిర్యాదు మేరకు జక్కం రాజు, గంగమణిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మెట్‌పల్లి ఎస్ఐ పి. కిరణ్ కుమార్ తెలిపారు.

ఆర్ జి త్రీ జిఎం కు వినతిపత్రం అందజేత

రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్ జి 3 ఏపీఏ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు సింగరేణి కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 12వ వేజ్ బోర్డు ప్రక్రియను ఏర్పాటు చేయాలని నాలుగు లేబర్ కోర్డు లను వెంటనే నిలిపివేయాలని కోల్ ఇండియా మరియు సింగరేణి జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్ జి త్రీ జిఎం సుంకర మధుసూదన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైవి రావు, జె రామచందర్, ఎం ఆర్ సి రెడ్డి , డి టి రావు, కోట రవీందర్ రెడ్డి గడ్డం తిరుపతి, సత్రం సమ్మయ్య, ఎల్లంకి రామారావు, డి, కొమురయ్య, మధునయ్య పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయండి

సుమారుగా లక్ష మంది ఉద్యమకారులకు న్యాయం చేయండి

మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తాం

డాక్టర్ పిడమర్తి రవి , డాక్టర్ కె.వి కృష్ణారావు

ఖమ్మం :ఆగస్టు 10

రెండు తరాల తెలంగాణ ఉద్యమాకారులను సుమారుగా లక్ష మందిని గుర్తించండి కాంగ్రెస్ మళ్ళీ గెలుస్తుందని , అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ పిడమర్తి రవి , డాక్టర్ కె.వి కృష్ణారావు అన్నారు . చిన్నారి హాస్పిటల్ డైరెక్టర్ ఆఫీస్ లో రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం కరపత్రాన్ని జమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి , తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కె.వి కృష్ణారావు మరియు మిగతా నాయకులతో కలిసి ఆవిష్కరించారు . తెలంగాణ రాష్ట్రంలో అమరవీరుల కుటుంబాలు ఉద్యమంలో గాయపడిన వారు ఆగిపోయింది జైలుకుపోయిన వారు ఉద్యమం నడిపిన వారు సంఘాలు ఏర్పాటు చేసిన వాళ్లు అందరిని కలిపి లక్ష మందిని గుర్తించాలని వారికి 250 చదరపు గజాల స్థలం మరియు పెన్షన్ , గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిడమర్తి రవి కోరారు . సెప్టెంబర్ 16న హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే అపూర్వ సమ్మేళనానికి 1969 2009 ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దేవి రెడ్డి విజయ్ , మట్టి గురుమూర్తి , జిల్లా విజయ్ , రాకేష్ , భూక్య హరినాయక్ తదితరులు పాల్గొన్నారు .

వృద్ధులు, బీడీ కార్మికులకు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వృద్ధులు,బీడీ కార్మికులకు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని బీడీ కార్మికులతో కోరుట్ల బస్టాండ్ దగ్గర రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ పెన్షన్ మంజూరు చేస్తామని హామీనిచ్చి గద్దెనెక్కడం జరిగిందని, ప్రభుత్వ ఏర్పాటు తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వాటిని నీరుగారుస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన పెన్షన్ లో భాగంగా బీడీ కార్మికులు, వృద్ధులకు మినహాయించి నూతన పెన్షన్ అమలు చేస్తున్నారని, ఇది సరి కాదని భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తుందన్నారు. వృద్ధులు, బీడీ కార్మికులకు కూడా పెన్షన్ అమలు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ భారీ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే వర్గానికి కొమ్ము కాయడం సమంజసం కాదని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఆగం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు ఇందురి తిరుమల వాసు, గూగులవత్ శ్రీకాంత్, కలల రాధా సాయిచంద్, బిజెపి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ తుప్పరాం గౌడ్, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్దం తిరుపతిరెడ్డి, ఎండోమెంట్ కన్వీనర్ మాడవేణి నరేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ చెట్లపెల్లి సాగర్,మ్యకల గణేష్,గందె నవీన్, మండల అధ్యక్షులు పంచరి విజయ్ కుమార్, యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, వెంకటరెడ్డి రాజు కిషన్ మోర్చా అధ్యక్షులు మామిడి మల్లేష్ రెడ్డి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు కాచు రమేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎమ్మెస్ అక్మల్ మహిళ నాయకురాలు చెట్లపెల్లి మమత, బిజెపి,బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్‌కు రూ.50 లక్షల చెక్కు

కోరుట్ల,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం.డి. మాదర్‌కు ఆర్టీసీ యాజమాన్యం అండగా నిలిచింది. యూబీఐ పథకం కింద ప్రమాద బీమా పరిహారంగా రూ.50 లక్షల చెక్కును అందజేశారు. కోరుట్ల డిపోకు చెందిన డ్రైవర్ ఎం.డి. మాదర్ గత సంవత్సరం అక్టోబర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కుడి కాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో యూబీఐ పథకం కింద లభించిన ప్రమాద బీమా ప్రయోజనంలో భాగంగా ఆర్టీసీ యాజమాన్యం రూ.50 లక్షల చెక్కును అందజేసింది. ఈ మేరకు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి, యూబీఐ బ్యాంక్ సీజీఎం ఎం రవీంద్రబాబు, డీజీఎం ఎన్ సత్యనారాయణ బాబ్జి, ఏజీఎం రంజన్ కుమార్ మిశ్రా ఆధ్వర్యంలో బాధిత డ్రైవర్ ఎం.డి. మాదర్‌కు రూ.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి ఆర్టీసీ యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ప్రమాదంలో కాలు కోల్పోయిన



తనకు యూబీఐ పథకం ద్వారా రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఆర్టీసీ యాజమాన్యానికి డ్రైవర్ ఎం.డి. మాదర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పి సోలోమన్, సిహెచ్ వెంకన్న, ఎం.రాజశేఖర్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి. రాజు, కోరుట్ల డిపో మేనేజర్ ఎన్. మనోహర్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నెరవేర్చిన బీజేపీ కౌన్సిలర్

మాల సంక్షేమ సంఘానికి రూ.2.50 లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీ అందజేత

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంటుపేట మాల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుంచి రూ.2.50 లక్షలు మంజూరు చేయించినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ స్థానిక విలేకరులతో తెలిపారు.మెట్‌పల్లి పట్టణంలోని 14వ వార్డు బంటుపేట మాల సంక్షేమ సంఘానికి మంజూరైన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్‌రావు, నాయకురాలు పూదరి అరుణ, పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ కలిసి సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.మున్సిపల్ ఎన్నికల సమయంలో తన భార్య బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి దొనికెల శిరీషను గెలిపిస్తే బంటుపేట మాల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి ఎంపీ నిధులు తీసుకువస్తామని ఇచ్చిన హామీని ఐదు నెలల్లోనే నెరవేర్చినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్ దొనికెల శిరీష,నవీన్‌లను బంటుపేట మాల సంక్షేమ సంఘం సభ్యులు అభినందించారు. అనంతరం బీజేపీ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో బీజేపీపట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీష్, ఐటీ సెల్ అధ్యక్షుడు పాస్‌కంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు కొయ్యల లక్ష్మణ్, లోలప్ అనిల్,రాపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు

– వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి

– శ్రావణమాసం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంకు శ్రావణమాసంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఈవో ఎల్.రమాదేవి అధికారులకు సూచించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని అన్ని అనుబంధ ఆలయాల్లో రాబోయే శ్రావణ మాసం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను ఈవో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగుల పంచమి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆలయాల వద్ద క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు, భక్తుల రాకపోకలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతోపాటు స్థానిక గ్రామ ప్రజలు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున, వారి సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి, దర్శనం సజావుగా జరిగేలా చర్యలు



తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని అనుబంధ ఆలయాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, భక్తుల సౌకర్యాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను ముందుగానే సిద్ధం చేయాలని, శ్రావణ మాసం మొత్తం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఈవో రమాదేవి ఆదేశించారు. ఈ సందర్భంగా డీఈఓ నవీన్ కుమార్, డిఈ రామ్‌కిషన్ రావు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నరేందర్, ఆలయ అర్చకులు, వేద పండితులు తదితరులున్నారు.



కొండాపూర్ లో విద్యుత్ షాక్ తో ఆవు మృతి

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొండాపూర్ గ్రామ తోటపురంపు చిన్న నరసయ్య కు చెందిన ఆవు సోమవారం రోజున గడ్డి వేస్తున్నాంగా వైరు తగిలి విద్యుత్ షాక్ తో చనిపోయింది. సుమారు 80 వేల విలువగల ఆవు చనిపోవడంతో రైతు జీవనాధారం కోల్పోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్ చుట్టూ కంచి వేసి ఉంటే ఆవు చనిపోయేది కాదని విరపించాడు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుకు నష్టపరిహారం అందిం చాలని, విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫారం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసి మూగజీవులకు రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు, రైతులు కోరుతున్నారు.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

గ్రామసర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్ పల్లి మండలం లోని నీలోజీ పల్లి నుండి కరీంనగర్ వెళ్ళు ప్రధాన రహదారిపై మాజీ కరీంనగర్ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్ మాధవి ,మాజీ రాజ్యసభ ఎంపీ జోగిని పల్లి సంతోష్ కుమార్ రోహిణి ల వివాహ వార్షికోత్సవాల సందర్భంగా నేడు మంగళ వారం రోజున పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నట్లు నీలోజీ పల్లి గ్రామ సర్పంచ్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి డివైడర్ల మద్యలో పనులను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణకు ఎంతో గాను చేస్తున్న మహోన్నత వ్యక్తి మాజీ రాజ్యసభ ఎంపీ జోగిని పల్లి సంతోష్ కుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమం నీలోజీ పల్లి గ్రామం లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు బోయిన్ పల్లి మండలం లోని బి ఆర్ ఎస్ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

బోయిన్ పల్లి ,(ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండల కేంద్రంలోని నిరుపేద యువకుడు బొటుకు మహేష్ ఇటీవల వివిధ కారణాల రీత్యా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం యువత ఆధ్వర్యం లో వారి కుటుంబానికి మూడు వేల ఆర్థిక సాయం యూత్ సభ్యులు అందజేసినట్లు తెలిపారు.

శివపురాణం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్‌లోని మాదాపూర్ దుర్గం చెరువు సమీపంలో ఉన్న డీఎస్ఆర్ ఫార్చునర్ ప్రైమ్ గ్రేటర్ కమ్యూనిటీలో అగర్వాల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్,ఫార్మసీ ఇండస్ట్రియల్ చైర్మన్ సంజీవ్ గుప్తా ఆధ్వర్యంలో శివపురాణ ఆధ్యాత్మిక కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్, మాజీ సీనియర్ మంత్రి గోడిసెల రాజేశం గౌడ్,శ్యామలాదేవి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మధురై నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన ఆధ్యాత్మిక పండితులు భక్తులకు శివపురాణ విశిష్టతను వివరంగా తెలియజేశారు. పరమేశ్వరుని మహిమలు,శివతత్వం ఆధ్యాత్మిక జీవితంలో శివపురాణ ప్రాధాన్యతను వివరించారు.అనంతరం పండితులు రాజేశం గౌడ్ దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదించి,పరమేశ్వరుని తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తుల శివనామస్మరణలు, ఆధ్యాత్మిక చింతనతో ఈ కార్యక్రమం అత్యంత ఆహ్లాదకరమైన,పవిత్రమైన వాతావరణంలో కొనసాగింది.

కేంద్రీయ విద్యాలయంలో ఒప్పంద ఉద్యోగులకు ఇంటర్వ్యూలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని చెల్గల్ కేంద్రీయ విద్యాలయంలో 202627 విద్యా సంవత్సరానికి గాను ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఎంపిక ప్యానెల్ తయారీ కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత తేదీల్లో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.ఈ నెల 24న బాలవాటిక ఉపాధ్యాయులు,ప్రాథమిక ఉపాధ్యాయుల పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగుతాయి.అలాగే ఈ నెల 25న కంప్యూటర్ శిక్షకులు,ప్రత్యేక విద్యాబోధకులు సంగీత,నృత్య శిక్షకుల పోస్టులకు ఎంపిక ప్రక్రియ ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన అర్హతల పత్రాలతో విద్యాలయ ప్రాంగణంలో జరిగే ఇంటర్వ్యూలకు ప్రత్యక్షంగా హాజరుకావాల్సి ఉంటుంది.ఈ పోస్టులకు సంబంధించిన దరఖాస్తు ఫారమ్,అర్హతలు పూర్తి వివరాల కోసం కరీంనగర్ కేంద్రీయ విద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను హెచ్ టిటిపిఎస్ కరీంనగర్. కెవిఎస్.ఏసి.ఇన్ గానీ లేదా విద్యాలయాన్ని గానీ నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.

డ్రైవర్ రమేష్ ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న బండెల రమేష్ ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం,వెల్దుర్తి గ్రామానికి చెందిన బండెల రమేష్ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం గంగారెడ్డి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.తనకు రావలసిన జీతం డబ్బుల విషయమై రమేష్ ఇటీవల గంగారెడ్డికి వాట్సాప్‌లో వాయిస్ మెసేజ్ పంపగా,వారిద్దరి మధ్య వివాదం చెలరేగింది.ఈ క్రమంలో ఆగస్టు 9న ఉదయం గంగారెడ్డి తన సహచరుడైన కొండపాలకుల అజయ్ రావుతో కలిసి రమేష్ ఇంటికి వెళ్లి,అతడిని దుర్భాషలాడుతూ బెల్ట్‌తో తీవ్రంగా కొట్టారు. అనంతరం రమేష్‌ను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన గంగారెడ్డి,అక్కడే రమేష్ మొబైల్ ఫోన్‌ను లాక్కున్నాడు.తీవ్ర మనస్తాపానికి గురైన రమేష్ అదే రోజు సాయంత్రం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఆగస్టు 10న సాయంత్రం ప్రధాన నిందితుడు గడ్డం గంగారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.అతడి వద్ద నుంచి ఒక రెడ్‌మి 5జీ ఫోన్,మృతుడి శామ్‌సంగ్ ఫోన్, హోండా యాక్టివా స్కూటీ.దాడికి ఉపయోగించిన నల్ల రంగు బెల్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితుడిని రిమాండ్‌కు తరలించగా,పరారీలో ఉన్న రెండో నిందితుడు అజయ్ రావు కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ప్రభుత్వం ఎల్ నినో ప్రభావాన్ని నిరక్ష్యం చేస్తుంది

వరుణ యాగం చేయడం

విస్మయం కలిగిస్తుంది

ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం ఎల్ నినో ప్రభావాన్ని ప్రచారంలో నిరక్ష్యం చేసి ఇప్పుడు వరుణ యాగం చేయడం సరికాదని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్, బీ ఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్ రెడ్డి మాట్లాడుతూఎల్ నినో ప్రభావంతో ఉత్పన్నం అయ్యే పరిణామాల్ని అధిగమించేందుకుగత ఆరు మాసాలుగా హెచ్చరించిన పట్టించుకోకుండా ఇప్పుడు వరుణ యాగం చేస్తుండడం విస్మయం కలుగుతుంది.అదృష్టం కొద్ది ఇటీవల వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్ట్ కూడా ఫుల్ ట్యాంక్ లెవల్ వరకు నిండింది.శ్రీశైలం లో పవర్ జెనరేట్ చేసుకునే అవకాశం ఉంది..పవర్ జనరేట్ చేసిన నాగార్జున సాగర్ కు వెళ్తుంది.పోతిరెడ్డి పాడు నుండి 50000 క్యూసెక్కుల నీటిని తీసుకెళ్తున్నారు.నిత్యం లక్ష క్యూసెక్కుల నీరు సుమారు 9టీ ఏం సి వస్తుంది.అన్నారం సుందిల్ల వినియోగించుకోవాలనే ఆలోచన చేయడం లేదు.తుమ్మడి హేట్టి నుండి నీరు వచ్చిన సుందిల్ల వినియోగం తప్పనిసరి.. రేవంత్‌రెడ్డి ముప్పయి మాసాలు నిద్ర పోయారు. మహారాష్ట్ర తో చర్చలు చేయాలని ఉంటే ఇప్పటి వరకు ఏం చేశారు.తుమ్మ డి హేట్టి నిర్మాణం చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొని, మూడు బడ్జెట్ లు గడిచిపోయాయి.కన్నెపల్లి నుండి కాపర్ డాం నిర్మించి నీటిని ఎత్తిపోస్తే రివర్స్ పంపింగ్ శ్రీరామ్ సాగర్ వరకు వెళ్తాయి ప్రభుత్వం చేయాల్సిన పనిచేయకుండా వరుణ యాగం..చేస్తే ఎలా.. ఇప్పటికే దేవుడు కరుణించి వర్షాలు కురిశాయి . మరి వర్షాలు కురవాలని కోరుకుంటున్న.గతంలో ఆమోదం పొందిన ప్రాజెక్ట్ లను పునఃపరిశీలించే అవకాశం లేదు..గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ సి డబ్ల్యూ సి ఆమోదం పొందింది.చిన్న కాళేశ్వరం 4.5 టీ ఎం సి 2022 లో చొరవ తీసుకొని కేసీఆర్ ఆమోదం ఇచి, నిర్మాణం కూడా పూర్తిచేశారు..సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ 2024 లో అనుమతి పొందింది.కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు.కేంద్ర మంత్రి సి ఆర్ పాటిల్ వద్ద తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఎందుకు నిలదీయడం లేదు..అల్ప పీడన ప్రభావం రైతుల్లో ఆశ నింపింది.. ఫసల్ బీమా యోజన లో రైతులు 25 శాతం కేంద్రం రాష్ట్రం మిగిలిన మొత్తం చెల్లిస్తుంది అమలు చేసేందుకు చొరవ చూపడం లేదు..రైతులు చెల్లించే ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఫసల్ బీమా యోజన అమలు పై రేవంత్ రెడ్డి ఆలోచన చేయడం లేదు..దేశంలో ఎక్కడ లేనివిధంగా కేసీఆర్ రైతు బంధు ప్రవేశపెట్టి రైతు కుటుంబాలను ఆదుకున్నారు.అన్నారం, సుందిల్ల సీపేజ్ చేపట్టకుండా రెండేళ్ల గడిపారుప్రాజెక్ట్ ల నిర్మాణం లో జాప్యం చేస్తే ప్రజలు క్షమించారు అని జీవన్ రెడ్డి హెచ్చరించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆయిల్నేని వెంకటేశ్వర రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పర్వీన్ మున్నా,కళ్లేపెల్లి దుర్గయ్య, సామల రాజశేఖర్,తోట హరీష్, నాయకులు శీలం ప్రవీణ్, రాధకిషన్, నేహాల్, సాయి కుమార్, స్వామి రెడ్డి, గుండా మధుసూదన్,రాగుల రాజు,సన్నిత్ రావు,గంగిపెల్లి వేణు, అతవుల్ల, నక్క జీవన్, అభి,హరి, పాల్గొన్నారు.

పచ్చదనమే ప్రగతికి పునాది

ఈత మొక్కల సంరక్షణకు గౌడ సంఘం బాధ్యత

తిర్మలాపూర్, కోనాపూర్ గ్రామాలలో

ఈత మొక్కలు నాటే కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కోనాపూర్, తిర్మలాపూర్ గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం సభ్యులు కలిసి ఈత మొక్కలను నాటి నీరు పోశారు. మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా వాటిని చెట్లుగా ఎదిగే వరకు సంరక్షి ంచడం అసలైన బాధ్యత అని వారు పేర్కొన్నారు. నాటిన ఈత మొక్కల సంరక్షణ బాధ్యతను గౌడ సంఘ సభ్యులు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా లభించే జాతుల మొక్కలను పెద్ద ఎత్తున పెంచడం ద్వారా అడవుల విస్తీర్ణం పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత, జీవవైవిధ్యం కాపాడవచ్చని తెలిపారు. ప్రకృతిని కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, పచ్చని వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొక్కల పెంపకం, సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా పెంచాలని పిలుపునిచ్చారు. ఎక్సైజ్ సిబ్బంది నారాయణ, ప్రవీణ్, గౌడ సంఘం అధ్యక్షుడు పరుశరాములు గౌడ్, తిర్మలాపూర్ సర్పంచ్ తైదల అంజయ్య, నాయకులు బుర్ర సంతోష్ గౌడ్, శేఖర్, సంతోష్, గ్రామస్థులు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



సొంతింటి కల సాకారం చేస్తాం

సాంకేతిక కారణాలతో ఆగిన మంజూరును లబ్ధిదారురాలి ఇంటికి వెళ్లి ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఔదరి లక్ష్మికి మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావాల్సి ఉండగా కొన్ని సాంకేతిక కారణాలతో మంజూరు ప్రక్రియ ఆలస్యమైంది. విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి మంజూరు ప్రక్రియను పూర్తి చేయించారు. సోమవారం లబ్ధిదారురాలి ఇంటికి స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. దీంతో లబ్ధిదారురాలి కుటుంబంలో ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి విడతలో కొడిమ్యాల మండలానికి 450 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, రెండో విడతలో మరిన్ని ఇళ్లను త్వరలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ఏదైనా సాంకేతిక కారణాలతో ఇల్లు మంజూరు కాకుండా ఉన్న లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండకూడదు.. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలి అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న మూడేళ్లలో చొప్పదండి నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోగూరి భూషణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, సర్పంచులు నేరెళ్ల మహేష్, మాజీ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు, నాయకులు గుర్రం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, గోల్కొండ రాజు, చింటు, కవ్వం మధు, సోమ వెంకీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ చైర్మన్ లింబాద్రి జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జన్మదిన వేడుకలను మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి లింబాద్రికి నాయకులు, కార్యకర్తలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల నరేష్, రెబ్బాస్ మహేష్ యాదవ్, పందిరి



రమేష్, నునుగొండ నరేష్, కాజా అజిమ్, అజయ్ గుడికందుల, , కాంగ్రెస్ నాయకులు మైలారపు రాంబాబు, నాయిని సురేష్, జెట్టి లక్ష్మ ణ్, గజం రవి,పన్నాల మాధవరెడ్డి, జకీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యుడు జోగా నరేష్ తండ్రి దివంగత జోగా జనార్దన్ స్మారకార్థం నిర్వహించిన ఈ శిబిరానికి క్లబ్ అధ్యక్షుడు వెల్మల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొని శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, 40 మందిని కంటి ఆపరేషన్ల కోసం రేకుర్తి ఆసుపత్రికి పంపించినట్లు నిర్వాహకులు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి, గుండె, క్యాన్సర్



తదితర వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు వెల్మల శ్రీనివాసరావు తెలిపారు. పేదల సేవలో లయన్స్ క్లబ్ ముందుండటం అభినందనీయమని ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ధర్నా

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ-20 పెట్రోల్‌లో ఇథనాల్ కలిపే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇథనాల్ కలపడం వల్ల వాహనాల మైలేజీ తగ్గడంతో పాటు ఇంజిన్‌లపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పెట్రోల్ ధరలు తగ్గకుండా వినియోగదారులపై భారం మోపుతున్నారని విమర్శించారు. పేదలకు సేవలందించే స్వచ్ఛంద సంస్థలపై ప్రభావం చూపే



ఎఫ్‌సీఆర్ఏ-2026 నిబంధనలను కూడా వ్యతిరేకించారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే స్వచ్ఛంద సంస్థలను లక్ష ్యంగా చేసుకునే విధానాలను కేంద్రం విడనాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

- దేవాలయాల కమిటీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి

మల్లాపూర్, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని దేవాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని నూతన దేవాలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ క్యాతం సురేష్‌రెడ్డి అన్నారు. సోమవారం గ్రామ కుల సంఘ పెద్దమనుషుల ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్ నేతృత్వంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా క్యాతం సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గండికోట గంగనరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆలయాల అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సురేష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, మాజీ చైర్మన్ సంఘ



గంగరాజం, నాయకులు ఏనుగు వెంకట్‌రెడ్డి, కుల సంఘ పెద్దమనుషులు ఎగుర్ల కొమరయ్య, వెలుమల రాజారెడ్డి, చిప్ప శంకర్, తోట శాంతరాజం, నూతిపెల్లి రాజం, డాక్టర్ స్వామి, నర్సా రెడ్డి, శ్రీపాద వెంకటాద్రి, సత్యం, మురవు గంగరాజ్యం, ఆశాలు, రాజేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం

మెట్పల్లి కల్చరల్ ప్రభాతవార్త :

కరాటే బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులకు బెల్టుల అందించరు ఆదివారం రోజున జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ఎస్. ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో కరాటే బెల్ట్ ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం మెట్ పల్లి కుబ్రింగ్ కుంట పార్క్ లో నిర్వహించడం జరిగింది. ఇటీవలే నిర్వహించిన బెల్ట్ పరీక్షా లో ఉత్తీర్ణత సాధించిన 34 మంది కరాటే విద్యార్థులకు



బెల్టులు,ప్రశంసా పత్రాలు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలు మెడల్స్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతులమీదుగా అందజేశారు. ఇలాంటి కరాటే, ఆత్మరక్షణ విద్యార్థిని, విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఎంతో ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మాస్టర్, మండల ప్రధాన కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్, కరాటే మాస్టర్ లు నిఖిల్, శ్రేయాన్ కార్తిక్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎలుక కమలాకర్

మల్లాపూర్ ప్రభాతవార్త:



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలుక కమలాకర్ ను నియమకం చేస్తూ ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకట నరసయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్ మేరకు సోమవారం మెట్టుపల్లి పట్టణంలో ఎలుక కమలాకర్ కు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూనే యువజన సంఘం బలోపేతానికి పనిచేయాలని సూచించారు. ఎలుక కమలాకర్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకట్ నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్క మోహన్, రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల శ్రీధర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెంటపర్తి అశోక్, మెట్పల్లి డివిజన్ కమిటీ నాయకులు తుక్కరామ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు శోభన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండల కేంద్రం లో వెంకటేశ్వర



స్వామి ఆలయం ఆవరణలో మేజర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం మరియు ప్రముఖుల సమక్షంలో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ వారు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సుకన్య సమృద్ధి పథకం, అటల్ పెన్షన్ యోజన (ఏ.పి.వై)లాంటి పథకాల గురించి ప్రజలంతా తెలుసుకొని జీవిత భీమా చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం సోమరెడ్డి, వన సంరక్షణ సమితి మాజీ అధ్యక్షులు సిరిపురం రవీందర్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్ కొంపల్లి రాకేష్, అరికుప్పల చిన్న రాజం, మొరపు గంగా రాజం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మ ణ్, వెల్మల రాజరెడ్డి, నోముల రమేష్ రెడ్డి, సారుగు రమేష్, ముత్యాల నరేష్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కూస కుమారస్వామికి చల్లా ధర్మారెడ్డి పరామర్శ

ఆత్మకూర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త): రోడ్డు ప్రమాదంలో గాయపడి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కూస కుమారస్వామిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుమారస్వామి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రమాదానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

సిరిసిల్లలో దారుణం. మద్యం లో విషం కలిపి వ్యక్తి దారుణ హత్య

- కేసును ఛేదించిన పోలీసులు
- రాజకీయ కోణం.పథకం ప్రకారం మద్యం లో విషం కలిపి హత్య
- సిరిసిల్లలో నిందితుడు కుసుమ గణేష్ అరెస్ట్
- వెంగల వెంకటేశం అనుమానాస్పద మృతి వీడిన మిస్టరీ

సిరిసిల్ల అర్బన్,ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న అనుమానాస్పద మృతి కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం...సిరిసిల్ల తారకరామ నగర్‌కు చెందిన వెంగల వెంకటేశం (50) ఈ నెల 6న ఉదయం ఇంట నుండి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయన భార్య సులోచన పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు క్రమంలో ఆగస్టు 8న ఉదయం రగుడు శివారు ప్రాంతంలో వెంకటేశం మృతదేహం అనుమానాస్పద రీతిలో లభ్యమైంది.పట్టణంలోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలించిన పోలీసులు, మృతుడు చివరిసారిగా బి.వై. నగర్‌కు చెందిన కుసుమ గణేష్‌తో కలసి ఉన్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఎల్లమ్మ చౌక్ వద్ద గణేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, అతడే మద్యం లో నైట్రాప్ పొడి (విషం) కలిపి ఇచ్చి వెంకటేశంను హత్య చేసినట్లు అంగీకరించాడు.

రాజకీయ ప్రత్యర్థులను ఇరికించేందుకు కుట్ర

నిందితుడు గణేష్ వద్ద పనిచేసే వెంకటేశం, సరిగ్గా పనికి రాకపోవడంతో అతడిని తొలగించాడు. దీనిపై వెంకటేశం భార్య సులోచన గొడవపడటంతో ఆమెతో ఉన్న విభేదాలు, అలాగే స్థానిక రాజకీయ కోణాలను ఆసరాగా చేసుకుని గణేష్ ఈ కుట్ర పన్నాడు. దార్ల సందీప్ సందీప్ అనే వ్యక్తిపై వెంకటేశం ఆత్మహత్య చేసుకున్నాడని నమ్మించి, రాజకీయంగా అతడికి నష్టం కలిగించేలా పథకం ప్రకారమే చేసినట్లు నిందితుడు విచారణలో వెల్లడించాడు.ఈ హత్య కేసులో ప్రమేయం ఉన్న లక్ష్మణ్, పోసు రమేష్, పసునూరి సూర్య ప్రకాష్‌లతో పాటు మరొకరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు

నిందితుడి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు, నైట్రాప్ పొడి (విషం), మద్యం బాటిల్, నిందితుడి దుస్తులు, క్యాప్ మరియు మృతుడి వద్ద లభించిన లేఖ (పేపర్‌నోట్) ను స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరగా ఛేదించిన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సబ్‌ఇన్స్‌పెక్టర్ నాగరాజు, క్రైమ్ పార్టీ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

స్వశక్తి మహిళలు కోటీశ్వరులు కావాలి

-ఇళ్లులేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-నిమ్మపల్లి ప్రాజెక్టు, వట్టిమల్ల మూలవాగు పరిశీలన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం గొల్లపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందించి, ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనని గుర్తుచేశారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంఘాల కోసం సుమారు రూ.60 వేల కోట్లు కేటాయించిందన్నారు. ఇప్పటికే మూడు విడతల్లో వడ్డీ రీయింబర్స్‌మెంట్ చెల్లించామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 42 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని,సిరిసిల్లలో తయారైన చేనేత చీరలను రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 8 వేల మహిళా సంఘాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం



నిధులు మంజూరు చేసిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్‌కార్డుల జారీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం అందిస్తున్నామని చెప్పారు.తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించి అమలు చేస్తున్నాయన్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను ఎక్కడా నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామన్నారు.వేములవాడ రాజన్న ఆలయాన్ని రూ.250 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వంతెనల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. పెంటి వాగు, మూలవాగుపై బ్రిడ్జిల నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు చేపడతామని తెలిపారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.గతంలో కోనరావుపేట వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో జూనియర్ కళాశాల మంజూరు చేయించినట్లుగుర్తు చేశారు. అధికార పార్టీ సర్పంచులు లేని గ్రామాలకు సైతం అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నామన్నారు. త్వరలో గొల్లపల్లికి వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆయగ్రామల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతల మయంగా మారిన రామన్న పేట వేములవాడ రహదారి

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్ పల్లిమండలం లోని రామన్న పేట వేముల వాడ వెళ్ళు రహదారి అధ్వాన్నంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కరంగా మారినట్లు పలువుర్ పేర్కొన్నారు.వేములవాడ వెళ్లాలంటే వర్షం పడితే ఇబ్బంది ఉంది అని అధికారులు ప్రజాప్రతి నిధులు దృషి సారించి రోడ్డు నిర్మాణం కు కృషి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

ప్రభాతవార్త ,కోనరావుపేట:



కోనరావుపేట మండలం కేంద్రంలో మాజీ ఎంపిటిసి దేవరకొండ నర్సింహాచారి సోదరుడు మురళి అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అయన వెంట మండల అధ్యక్షులు మానుక సత్యం, సర్పంచ్ కాశీరామ్, కాంగ్రెస్ నాయకులు చందనగిరి గోపాల్. గొట్టే రుక్మిణి మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

రోడ్డు బాగు చేయాలనీ బీజేపీ నాయకుల నిరసన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని పెద్దలింగాపూర్ నుండి అనంతగిరి పోచమ్మ ఆలయం వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బీజేపీ నాయకులు సోమవారం ఆర్ టి సీ బస్సుల ముందు నిరసనకు దిగారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు నీటి మూటలాగా ఉన్నాయన్నారు.ఎమ్మెల్యే హామీలను గాలికి వదిలేసి,ముఖం చాటేశారని అన్నారు.ప్రస్తుత వర్షాలకు రోడ్డు ఆధ్వానంగా తయారయిందని ఈ సందర్భంగా తెలియజేశారు.పోచమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు,వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలకు రోడ్డు ఇబ్బంది కరంగా మరిందన్నారు.ఆర్టీసీ బస్సు ప్రయాణికులు విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలయాభివృద్ధికి మరియు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.రోడ్డు మరమ్మత్తు పనులకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లచ్చయ్య,పయ్యావుల బాలయ్య,కునవేని అనిల్,పలుమారి రవి,నాయకులు అమ్ముల అశోక్,రెడ్డి ముత్యంరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి గౌరవించాలని రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ పేర్కొన్నారు. మండల కేంద్రములో అధ్యక్షులు చంద్రమోళి అధ్యక్షతన జరిగిన సమావేశములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తుందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని మండల ఉద్యమకారులు ఐక్యంగా ఉండి మన లక్ష్యం సాధించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఉద్యమకారునికి 25 వేల పింఛన్,ఉచిత బస్సు ప్రయాణం, 250 చదరపు గజాల భూమి,ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు,పిల్లలకు ఉచిత విద్య వైద్యం, ఐడెంటి కార్డులు అందించి గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడగల రవీందర్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి,జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు జరిగే కోటేశ్వర్,సర్పంచ్ రాజు,చల్ల నవీన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,ఉద్యమకారుల గౌరవ అధ్యక్షులు చల్ల నారాయణ,మండల అధ్యక్షుడు బట్టి చంద్రమోళి,ఎన్నికల అధికారి గజ్జల రాజశేఖర్ గౌడ్,మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు తెలంగాణ ఉద్యమకారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన పెంచుకో.. ఆసరా అందుకో

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:

దేశంలోని అసంఘీటిత కార్మికులకు వృద్దాప్యంలో సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.వారికి ఆర్థిక భరోసా కల్పించేలా రెండు పథకాలను అమలు చేస్తోంది.అవే ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్ ధన్ యోజన(పిఎంఎస్‌వైఎం),ప్రధాన మంత్రి జాతీయ పింఛన్ పథకం (పిఎంఎన్‌పిఎస్).అయితే వీటి పై అవగాహన లేక సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ కార్మికుల సమాచారం కోసం ఇలా వివరించారు.

ఏ పథకం ఎవరికంటే

పిఎంఎస్‌వైఎం:

భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు,రిక్షా తొక్కే వారు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు,ఇటుక బట్టీల్లో పని చేసే వారు,చేనేత కార్మికులు,చర్మకారులు, ఇతర చేతి వృత్తులవారు.

పి.ఎం.ఎస్.పిఎస్:

స్వయం ఉపాధి పొందే వారు,దుకాణ దారులు,ఆయిల్ మిల్లు, వర్క్



షాప్ నిర్వాహకులు, రిటైల్ వ్యాపారులు, చిన్న హోటల్లు నడిపెంచే వారు. జిల్లా లో మొత్తం అసంగిటిత రంగ కార్మికులు 1.18 లక్షల మంది ఉండగా,ఈ పథకాల్లో చేరింది కేవలం 16 వేల మంది మాత్రమే.ఈ పథకాల్లో చేరే కార్మికులు వయసు ఆధారంగా నెలకు రూ. 55 నుంచిరూ. 200 వరకు ప్రీమియం చెల్లించాలి.ఎంత కట్టారో ఆదనంగా అంతే మొత్తం కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది.18 నుంచి 40 ఏళ్ల లోపు అసంఘీటిత కార్మికులు పథకాల్లో చేరేందుకు అర్హులు.లబ్ధిదారులకు 60 ఏళ్ళు దాటిన తరువాత నెలకు రూ. 3 వేలు చెల్లిస్తారు.మరణాంతరం జీవిత భాగస్వామి కి 50 శాతం చెల్లిస్తారు.ప్రీమియం కడుతున్న లబ్ధిదారులు చని పోతే వారి జీవిత బాగస్వాములు సభ్యులుగా కొనసాగవచ్చు.ఈ పథకాలను సద్వినియోగం చేసువాలని తెలంగాణ ఆల్‌సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో కార్మికులను కోరారు.

ఆషాఢం సందర్భంగా ఘనంగా గోరింటాకు కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ ఏరియాలో రమ్యనగేంద్ర ఇమిటేషన్ వారి ఆధ్వర్యంలో ఆడపడుచుల ఆషాఢం పండుగ సందర్భంగా "అరచేత గోరింటాకు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని మహిళలు, ఆడపడుచులతో కలిసి గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మహిళలు, ఆడపడుచులు కలిసి గోరింటాకు పెట్టుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో ఒక ప్రత్యేకమైన ఆచారమని, ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మీయతను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోరింటాకు పెట్టుకుంటూ ఉత్సాహంగా సందడి చేశారు. వాణి నగర్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమాన్ని నిర్వహించిన రమ్యనగేంద్ర ఇమిటేషన్ నిర్వాహకులను అడువాల జ్యోతి లక్ష్మణ్ అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ ఎస్ఐ సుప్రియ, డాక్టర్స్ మృదుల రెడ్డి, రోజా, శ్రీలత, నాగరత్న, మున్సిపల్ కో ఆప్షన్ వీరబత్తిని పద్మజ, మాజీ కౌన్సిలర్ మేక పద్మావతి మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

బోనాల జాతర కి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్
అడువాల జ్యోతి లక్ష్మణ్ కు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నివాసంలో తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ మరియు కళాకారుల బృందం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్ మరియు కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బోనాల జాతర పండుగ కార్యక్రమానికి అడువాల జ్యోతి లక్ష్మణ్ కు ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా కళాకారుల బృందం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బోనాల జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆహ్వానాన్ని స్వీకరించి కళాకారుల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను కాపాడేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జగిత్యాల జిల్లా యూట్యూబర్స్,కళాకారుల బృందం సభ్యులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వం నుంచి
కొండా లక్ష్మణ్ తక్షణ సస్పెన్షన్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో అక్రమంగా బియ్యం నిల్వలు నిర్వహించడం, ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్,నగదు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం,ప్రజలను మోసం చేశారనే తీవ్ర ఆరోపణల నేపథ్యంలో కొండా లక్ష్మణ్ పై భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు,కొండా లక్ష్మణ్ ను బిజెపి ప్రాథమిక సభ్యత్వం నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు ప్రకటనలో తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు,క్రమశిక్షణ,పారదర్శకతకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడేది లేదని,అవినీతి, అక్రమాలకు బిజెపి చోటు ఇవ్వదని స్పష్టం చేశారు.అంతేకాకుండా కొండా లక్ష్మణ్ వ్యక్తిగత వ్యాపార కార్యకలాపాలతో బిజెపికి ఎలాంటి సంబంధం లేదని,ఆయన వ్యాపార వ్యవహారాలకు పార్టీ ఎటువంటి బాధ్యత వహించదని ఈ సందర్భంగా తెలిపారు.

పోలీసుల అదుపులో దప్పుల అశోక్

చందుర్తి, ప్రభాతవార్త :

చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్ ను సోమవారం పోలీసులు అదుపులో కి తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా వృద్ధాశ్రమంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఆయన స్వగ్రామం లింగంపేటకు వెళ్లి తనపై కేసు నమోదయిందని పోలీసు వాహనంలో చందుర్తి పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న తనపై ట్రస్టు సభ్యుడు దయ్యాల కమలాకర్ పై అక్రమ కేసులు నమోదు చేశారని పేర్కొన్నారుతమ ఐక్యతను విచ్ఛిన్నం చేయడమే కాక తమపై కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమిస్తున్న నాయకులను ప్రజా క్షేత్రంలో నిలదీసి తమ ట్రస్ట్ భూమిని కాపాడుకోవడం కోసం పోరాడుతామని పేర్కొన్నారు .



దేశరాజుల తిరుపతి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి పార్టీ నాయకులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గుట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దేశరాజుల తిరుపతి అమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బిజెపి నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.సోమవారం రోజున జగిత్యాల బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ లింగంపేట్ శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీ నాయకులు గుట్రాజ్‌పల్లి లోని తిరుపతి నివాసానికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించారు.మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో తిరుపతి కుటుంబానికి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ పరామర్శ కార్యక్రమంలో జగిత్యాల మండల బిజెపి నాయకులు బుర్ర ప్రమోద్ గౌడ్, గోడిసెల నాగరాజు గౌడ్,షేర్లమహేష్,చారి పలువురు పార్టీకార్యకర్తలు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయండి

పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



ఉద్యోగులకు, పెన్షనర్ల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రం లో అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పై ఒక్క పైసా భారం పడని డిమాండ్స్ ను సైతం సర్కారు పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. ఆగస్టు 15 వ తేదీ లోగా నూతన హెల్త్ కార్డుల జారీ, పీ. ఆర్. సి. ప్రకటించడం తో సహా తమ వినతులపై నిర్ణయం ప్రకటించక పోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, జిల్లా నేతలు పి. అశోక్ రావు,బొల్లం విజయ్, పబ్బా శివానందము,కుందేళ్ల మురళి,జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ ల సమస్యలు పరిష్కరించాలి

గడప కోటేష్ కుమార్ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి

బోయిన్ పల్లి (ప్రభాత వార్త)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు అనేక హామీలు ఇచ్చింది అని వాటిని నెరవేర్చాలని కోరారు. బీసీ ల సమస్యపై బీసీ రాజ్యాధికార సమితి నిరంతరం పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన బీసీ రాజ్యాధికార సమితి నాయకులు రాజు,రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణపై సమావేశం

...కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త

:ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చిత్రా మిశ్రా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చొప్పదండి, కరీంనగర్,మానకొండూర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న కొన్ని పోలింగ్ స్టేషన్ల లొకేషన్లలో అవసరమైన మార్పులు, పోలింగ్ కేంద్రాల గదుల మార్పు, రెండు పోలింగ్ స్టేషన్లను ఒకే కేంద్రం పరిధిలోకి తీసుకురావడం వంటి వివిధ అంశాలను రాజకీయ ప్రతినిధుల సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల సౌలభ్యం దృష్ట్యా పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ సాధారణ ప్రక్రియ అని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నట్లయితే ఆ ఓటర్లను మరో పోలింగ్ స్టేషన్ పరిధిలో చేరుస్తామని తెలిపారు. అలాగే సౌకర్యాలు లేని శిథిలావస్థలో ఉన్న పోలింగ్ స్టేషన్లను మరోచోటికి మార్చడం, ఓటర్ల సంఖ్య తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను మరో స్టేషన్లో కలపడం వంటి వాటికి ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల పరిశీలన అనంతరం తదుపరి నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఎస్ ఐఆర్ ప్రక్రియపై



సందేహాల నివృత్తి కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగు సూచనలు చేశామని అన్నారు. ఎస్ ఐఆర్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ విచారించగా అంతా సజావుగానే సాగినట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో జల కుమారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు..

శ్రీవేంకటేశ్వర కళాశాలలో బోనాల పండుగ

..కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బోనాల పండుగను సోమవారం కరీంనగర్ శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల బాలికల క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించినట్లు కాలేజీ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక సందడితో కళకళలాడాయి. కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. విద్యార్థినులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అందంగా అలంకరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ పల్లె జీవనశైలిని ప్రతిబింబించే జానపద గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో



కీలకమని, పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యత, సంప్రదాయ విలువలను విద్యార్థులు తెలుసుకోవాలని కళాశాల యాజమాన్యం పేర్కొంది. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అధ్యాపక బృందాన్ని, విద్యార్థినులను అభినందించిన యాజమాన్యం, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షి ంచింది.

బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్‌పై దాడి

.పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల

కమలాకర్.కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కిసాన్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శ్రీకాంత్‌పై జరిగిన దాడి ఘటనలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాంత్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూదాడుల సంస్కృతిని తెచ్చింది బీజేపీనే అని ఆరోపించారు. కరీంనగర్ ప్రజలు బీజేపీకి మేయర్ పదవిని కట్టబెడితే,వారు నగరంలో ఖిదాడుల సంస్కృతిఖికి తెరలేపారని గంగుల కమలాకర్ మండిపడ్డారు.గతంలో బీఆర్ఎస్ రెండు పర్యాయాలు మేయర్ పీఠం అధిరోహించినా, అలాగే కాంగ్రెస్ హయాంలోనూ కరీంనగర్‌లో ఎప్పుడూ ఇలాంటి దాడులు జరగలేదన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన సుపరిపాలన అందించామని గుర్తుచేశారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలలో



తిరుగుతున్నాడనే అక్కసుతోనే బీజేపీ కార్పొరేటర్ తన అనుచరులతో కలిసి రోడ్డుపై శ్రీకాంత్‌పై ఇనుప రాడ్లతో పాశవికంగా దాడి చేశారని ఆరోపించారు. శ్రీకాంత్ చనిపోయాడని భావించి వారు అక్కడి నుంచి పరారయ్యారని గంగుల తెలిపారు.పోలీసులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఏ పార్టీవారైనా సరే చట్టం ముందు శిక్షి ంచాల్సిందేనని ఎమ్మెల్యే అన్నారు.

కిసాన్ నగర్ దాడి ఘటనలో ఏడుగురు అరెస్ట్

నిందితుల్లో కార్పొరేటర్ సహా మరో
ఆరుగురు అడిషనల్ డీసీపీ వెంకటరమణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని కిసాన్ నగర్ లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన దాడి ఘటనలో ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అడిషనల్ డీసీపీ వెంకటరమణ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం రాత్రి శ్రీకాంత్ అనే యువకుని పై బిజెపి నాయకుడు 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిరెడ్డి వేణు ప్రసాద్ ఆయన అనుచరులు దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో గాయపడిన శ్రీకాంత్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన త్రీ టౌన్ పోలీసులు కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్, కుడిది నాగేందర్, పంతంగి మధు, నేరెళ్ల నాగరాజు, శ్రీరామోజు భానుచందర్, సంఘం వేణు, పంతంగి శశిధర్ లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. శ్రీకాంత్ ఫిర్యాదు పై నమోదు చేసిన కేసుకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి దర్యాప్తు పూర్తయిన అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు డిసిపి పేర్కొన్నారు.



కరీంనగర్ వార్త



అనారోగ్య కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ టౌన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు ఆనారోగ్య కారణాలు ఆత్మహత్యయత్నానికి పాల్పడి మృతి చెందారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తీగల గుట్టపల్లి చంద్రపురి కాలనీకి చెందిన గొరై మధు 35 పెద్ద కొంతకాలం కడుపునొప్పితో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకున్న తగ్గకపోవడంతో మద్యానికి బానిస అయ్యాడు. సోమవారం కూలి పనికి వెళ్ళిన మధు మధ్యాహ్నం సమయంలో కడుపునొప్పి తీవ్రంగా ఉందని ఇంటికి వచ్చి సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరొక ఘటనలో నగరంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన గాజా యాదయ్య 57 గత కొంతకాలంగా నరాల వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స చేయించుకున్న ఆరోగ్యం కుదుటపడకపోవడంతో సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ రెండు ఘటనల్లో సమాచారం అందుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కొత్త జయపాల్ రెడ్డి కి కళాకారుల సన్మానం



..కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ కళాకారుల బోనాల జాతర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన మైత్రి గ్రూప్స్,కొత్త జయపాల్ రెడ్డి ని సోమవారం కళాకారులు ఘనంగా సన్మానించారు.సంధ్య, స్వప్న, గోగుల ప్రసాద్, తమ్మిశెట్టి సంతోష్, కొత్తకొండ అభినవ్, తివ్వబత్తిని రవి తదితర కళాకారులు జయపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

వెల్దిలో..వైభవంగా కలశం శోభాయాత్ర.

మానకొండూర్,ప్రభాతవార్త:

వికాస తరంగణి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మానకొండూరు మండలంలోని వెల్ది గ్రామంలో శ్రీరామ హృదయ కళాశం శోభాయాత్ర అత్యంత వైభవంగా సోమవారం నిర్వహించారు. అయోధ్య శ్రీరాముల వారి దేవాలయం నుండి ప్రత్యేక పూజలతో చేయబడిన కలశం తో శోభయాత్రను గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ బస్టాండ్ చౌరస్తా నుండి గ్రామంలోని పలువీదుల గుండా శోభయాత్రను నిర్వహించారు. శోభ యాత్రలో మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు. మహిళలు నృత్యాలు, కోలాటలు చేపట్టారు. శోభ యాత్రలో జైశ్రీరామ్ జై జై శ్రీరామ నామస్మరంతో గ్రామమంతా మార్మోగింది.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, రైతు సంఘాల రాస్తారోకో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో, జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, రైతు సంఘం మండల కార్యదర్శి కాయిత లింగారెడ్డి మాట్లాడుతూ... గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కార్పొరేట్ యాజమాన్యాలకు కొమ్ముకాస్తూ, 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మికుల హక్కులను కాలరాస్తోందని నాయకులు మండిపడ్డారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే కుట్ర చేయడం, యూరియా, డీఏపి ధరలు పెంచడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నిధుల వాటాను (కేంద్ర రాష్ట్ర) 90:10 శాతం నుంచి 60:40 శాతానికి తగ్గించడం వంటి చర్యలతో రైతులు, వ్యవసాయ కూలీల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. అదానీ, అంబానీలకు వేల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం... ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందని, నీట్ పేపర్ లీకేజీతో తమ వైఫల్యాన్ని బయటపెట్టుకుందని దుయ్యబట్టారు. తక్షణమే ఈ ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకపోతే దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు దండిగారి సతీష్, కేవీపీఎస్ నాయకుడు వడ్లూరి కిషోర్, సిఐటియు నాయకులు కన్నం సదానందం, గారే రాజకుమారి, రావుల ఓదెలు, క్రాంతి కుమార్, రాచపల్లి తిరుపతి, తాటికంటి రంజిత్, తూర్పాటి నాగరాజు, జీడి సదానందం తదితరులు పాల్గొన్నారు.

చానక్య డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని చానక్య డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల అమ్మవారి వేషాలతో అలంకరించుకొని బోనాలను అమ్మవారికి సమర్పించారు. అదేవిధంగా వివిధ



నృత్యాలతో సంబరంగా బోనాల పండుగను జరుపుకొని పండగ గొప్పతనాన్ని ఒకరికొకరు పంచుకున్నారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బెట విజయరవీందర్, డైరెక్టర్లు బి ప్రభాకర్, ఎ శ్రీనివాస్, కే విజేందర్ రెడ్డి,సీహెచ్ చిరంజీవి,సీహెచ్ శివకుమార్,కళాశాల ప్రిన్సిపల్ వి వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు టి నిఖిల, పి శ్రావణి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీ..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఇల్లందకుంట మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ



సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని భారత్ మాతాకీ జై.. వందే మాతరం అంటూ దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గుత్తికొండ రాంబాబు, మట్ట పవన్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావనను చాటాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, అఖండత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్,మట్ట పవన్ రెడ్డి, ఏనుగు సురేందర్ రెడ్డి, తుపాకుల సతీష్, ఉప్పు దుర్గయ్య, సోమిడి సురేందర్, చింతల ఐలయ్య, సామల కర్ణాకర్ రెడ్డి, జిల్లెల శ్రీపాల్ రెడ్డి, మద్దూరి మల్లేష్, అసాలా సుధాకర్, చదువు సాయి రెడ్డి, చిట్ల శ్రీనివాస్, మురహరి గోపాల్, రావుల అశోక్, ఎలేవెని శ్రీధర్, పిట్టల రాజు, బోయిని శివకృష్ణ, చిలుక రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

సామాజికవేత్త, కౌన్సిలర్ రవీందర్ రావుకు ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

సామాజికవేత్త, కౌన్సిలర్ వర్దినేని రవీందర్ రావును ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహాసేన, బిసి ఆజాద్ ఫెడరేషన్, ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్, చేనేత సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాడుగుల ఓదెలు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సూచించిన ఖిపే బ్యాక్ టు ది సొసైటీఖి సిద్ధాంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని రవీందర్ రావు సమాజ సేవలో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఎందరో పేద వర్గాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల కోసం ఆయన తన వంతుగా ఎంతో ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి సమ్మయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు రామగిరి అంకుస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వంతడుపుల బాబు, బీసీ ఆజాద్ ఫెడరేషన్ నాయకులు చిలుకమారి శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకులు సంగం సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బిసి సంక్షేమ సంఘం మహిళా జనరల్ సెక్రటరీ ప్రియదర్శిని, ఆర్టీఐ చట్టం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లూరు రాజేందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం, శ్రీనివాస్, వసంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు తునికి సమ్మయ్య, చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు బింగి రాణి, సృజన, చల్లూరు నిరోషా, సాదిక్ తదితరులు హాజరయ్యారు.



హుజూరాబాద్ వార్త



ఘనంగా హర్ ఘర్ తిరంగా...

ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఖిహర్ ఘర్ తిరంగాఖి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, అలాగే హుజురాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షులు తూర్పాటి రాజు తమ నివాసాలపై మువ్వన్నెల జెండాను



ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... జాతీయ జెండా మన దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని కీర్తించారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు "దేశం ముందు మనం తర్వాత" అనే స్ఫూర్తితో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తమ ఇళ్లపై జెండాను ఎగురవేయడంతో పాటుగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ లాంటి సోషల్ మీడియా వేదికల్లో జాతీయ జెండాను డీపీగా పెట్టుకుని భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. దేశ సమైక్యత, అఖండత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, 23వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ముదుర్గ, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, నరాల రాజశేఖర్, మంచికట్ల మురళి, పోతుల సంజీవ్, గుర్రం సంతోష్, కోడిమ్యాల పవన్, తూర్పాటి రామచంద్రం, దాసరి వీరయ్య తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రామకృష్ణ పూర్ లో రేషన్ బియ్యం ప్రారంభించించిన సర్పంచ్....ఆనందంలో గ్రామస్థులు.

వీణవంక,ప్రభాత వార్త:

వీణవంక మండలము రామకృష్ణాపూర్ గ్రామములో రేషన్ బియ్యం పంపిణీని సోమవారం గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణి రాజు,గ్రామ ఉప సర్పంచ్ మేకల మహిపాల్ రెడ్డి లు ప్రారంభించారు.గతములో రామకృష్ణాపూర్ వీణవంక మండల కేంద్రంలో విలీన గ్రామం ,గత ప్రభుత్వం లో పంచాయితీ వేరు కావడం జరిగింది.ఆ గ్రామం నుండి ప్రజలు రేషన్ బియ్యం తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతుండేవారు,కానీ ప్రజల



ఇబ్బందులు దృష్ట్యా గ్రామ సర్పంచ్ అభ్యర్థన మేరకు రేషన్ డీలర్ డి శ్రీనివాస్ గ్రామములోని రేషన్ వినియోగదారులకు బియ్యం పంపిణీ నీ ప్రారంభించారు.దీంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో గ్రామ వార్డు నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

ణపెద్దపల్లి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ, రాజీవ్ రహదారిపై రాస్తారోకో

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణా డిమాండ్ చేశారు. సోమవారం కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జైల్ భరోను జయప్రదం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి,



అనంతరం రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి నిధులు తగ్గించడం, యంత్రాలతో పనులు చేయించే నిబంధనలు తేవడం వల్ల 100 రోజుల పని నిర్వీర్యం అవుతోందన్నారు. 2025 విద్యుత్తు సవరణ చట్టం ద్వారా ఉచిత కరెంటును ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. విదేశాల నుండి ధాన్యాల దిగుమతితో స్థానిక పంటలకు గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆరోపించారు. నిత్యావసరాల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విధానాలను విరమించుకోకపోతే దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి జ్యోతి, సీపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, ఎండి ఖాజా, రామలక్ష్మి, లచ్చయ్య, రాజమల్లు, భారతి, శ్రీనివాస్, నాగయ్య, దొడ్ల రాజబాబు, నరేష్, రమేష్, రామస్వామి, అంబాల లక్ష్మణ్, అశోక్, రాజేశం, తిరుపతి, లింగమూర్తి, బాలకృష్ణ, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపుగా దామోదర్‌కు గౌరవ డాక్టరేట్

"బహుముఖ విద్యార్హతలతో ప్రత్యేక గుర్తింపు

సింగరేణి ఉద్యోగిగా.. సంఘాల బాధ్యతల్లో కీలక పాత్ర

గోదావరిఖని ,ప్రభాతవార్త:

.....విద్య, వృత్తి, సామాజిక సేవ, సాంస్కృతిక, పర్యావరణ రంగాల్లో బహుముఖంగా సేవలందిస్తున్న రావుల దామోదర్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆయన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవం దక్కడం పట్ల సింగరేణి ఉద్యోగులు, సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామగుండం మండలం అన్నపూర్ణకాలనీకి చెందిన దామోదర్ విద్యారంగంలోనూ విభిన్న అర్హతలు సాధించారు. డీఎంఈ, బీఎస్సీ, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ (డిప్లొమా), పీజీడీసీఏ, ఎంఏ (సామాజిక శాస్త్రం), ఎంబీఏ (మానవ వనరుల నిర్వహణ) వంటి విద్యార్హతలను పొందారు. తాజాగా గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడంతో ఆయన విద్యా ప్రస్థానంలో మరో మైలురాయి చేరింది.సింగరేణిలో కీలక బాధ్యతలుసింగరేణి సంస్థలోని జీడీకే2, 2ఏ ఇంక్లైన్‌లో సర్వే అధికారిగా దామోదర్ విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు అధికారుల సంక్షేమం, సంస్థాగత అంశాల్లోనూ చురుకుగా వ్యవహరిస్తున్నారు. సింగరేణి ఆర్జీ1 పరిధిలోని అధికారుల సంఘంలో సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందంఆర్జీ1 పరిధిలోని ఆర్‌సీఓఏఐ క్లబ్‌లో సాంస్కృతిక కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగులు, కుటుంబ సభ్యుల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడంలో తనవంతు పాత్ర పోషిస్తున్నారు. జీడీకే2, 2ఏ ఇంక్లైన్‌కు సంబంధించిన సంస్థలో ప్రధాన సలహాదారుగా కూడా సేవలందిస్తున్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యంసాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణ, సామాజిక అంశాలపై దామోదర్ ఆసక్తి కనబరుస్తున్నారు. ఢిల్లీలోని ప్రపంచ సాంస్కృతిక, పర్యావరణ పరిరక్షణ కమిషన్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. విద్య, ఉద్యోగం, సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ వివిధ రంగాల్లో సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.మరింత బాధ్యతగా పనిచేస్తాతన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్



అందించడం ఆనందంగా ఉందని దామోదర్ తెలిపారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో విద్య, సామాజిక సేవ, సాంస్కృతిక, పర్యావరణ రంగాల్లో మరింత చురుగ్గా పనిచేస్తానని పేర్కొన్నారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమిద్దాం!

కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం

గోదావరిఖని, ప్రభాత వార్త:

.....దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలకు నష్టం కలిగించే విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన "జైల్ భర్తో పిలుపులో భాగంగా కార్మిక, రైతు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారురాస్తారోకోను ఉద్దేశించి



సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు ఈ.నరేష్, రైతు సంఘం నాయకులు గుమ్మడి వెంకన్న, ఎం. మల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. కార్మికులు, రైతులు, ప్రజల ప్రయోజనాలను పక్కనబెట్టి ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు."క్విట్ ఇండియా స్ఫూర్తితో... ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో దేశానికి స్వాతంత్రం లభించిందని నాయకులు గుర్తుచేశారు. నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమం తరహాలోనే నేడు దేశ ప్రయోజనాలను కాపాడేందుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.వాణిజ్య ఒప్పందాలు వెనక్కి తీసుకోవాలికేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్పొరేట్ అనుకూల విధానాలను నిలిపివేయడంతో పాటు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని కోరారు. దేశ ఆర్థిక, వ్యవసాయ, కార్మిక రంగాలపై ప్రతికూల ప్రభావం చూపే నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు.వంద మందికిపైగా పాల్గొనడంరాస్తారోకోలో కార్మిక, రైతు సంఘాల నాయకులు టి.రాజిరెడ్డి, చిలుక శంకర్, వేల్పుల కుమారస్వామి, జూపాక శ్రీనివాస్, ఎం.దుర్గయ్య, రామాచారి, జి.రాజన్న, లక్ష్మారెడ్డి, ఎస్.రాజేశ్వర్, రావు, భిక్షపతి, ఎస్.ప్రసాద్, కే.ధర్మేందర్, పోగుల శేఖర్, శోభన్‌బాబు, రాజేశం, శేఖర్, బత్తుల రాజయ్యతోపాటు సుమారు వంద మందికిపైగా పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త:

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా,తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ,జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్ టి ఈ పి) ద్వారా గ్రామాల్లో క్రియాశీలక క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహిస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలోని జూలపల్లి మండలం వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల్లో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ మొబైల్ ఎక్స్ రే వాహనాలు,హ్యాండ్‌హెల్డ్ ఎక్స్ రే పరికరాల ద్వారా ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు,ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.జూలపల్లి మండలంలో కవర్ చేయబడుతున్న ముఖ్య గ్రామాలు:మండల పరిధిలోని సాధారణ జనాభాతో పాటు,ముఖ్యంగా హైరిస్క్ (ఎక్కువగా వ్యాధి ప్రబలే అవకాశం ఉన్న) ప్రాంతాలైన గిరిజన తండాలు,వెనుకబడిన కాలనీలు,పాత రోగుల కాంటాక్ట్ ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఈ క్రింది గ్రామాల్లో మొబైల్ ఎక్స్ రే శిబిరాలను నిర్వహిస్తున్నాము.జూలపల్లి మండలంలో జూలపల్లి, వడ్కాపూర్, తేలుకుంట, పెద్దాపూర్, కాచాపూర్, కుమ్మరికుంట గ్రామాల్లో మొబైల్ ఎక్స్ రే క్యాంప్ లు నిర్వహిస్తున్నాము.ఈ మొబైల్ ఎక్స్ రే క్యాంప్‌ల ముఖ్య ఉద్దేశాలు:తక్షణ రిపోర్టింగ్ (ఏఐ టెక్నాలజీ): సాధారణ ఎక్స్ రేల లాగా ఫిల్మ్ డెవలప్ చేసే అవసరం లేకుండా, ఏ ఐ ఆధారిత డిజిటల్ సాఫ్ట్‌వేర్ ద్వారా క్షయ (టిబి) లక్షణాలు ఉన్నాయా లేదా అనేది అక్కడికక్కడే స్క్రీనింగ్ చేయవచ్చు .ఉచిత కఫం పరీక్ష : ఎక్స్ రేలో అనుమానాస్పదంగా తేలిన వారికి తదుపరి నిర్ధారణ కోసం అక్కడికక్కడే కఫం నమూనాలను సేకరించి, సిబిఎన్ ఏఏటి/ ల్యాబ్‌లకు పంపిస్తారు.ఉచిత మందులు,పౌష్టికాహార సహాయం: ఒకవేళ టిబి పాజిటివ్ అని తేలితే,వారికి వెంటనే ప్రభుత్వం తరఫున ఉచితంగా డాట్స్ కోర్సు మందులను అందజేస్తారు.అలాగే నిక్షయ్ పోషణ్ యోజన కింద నెలకు రూ,, 1000/ చొప్పున బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు.ఇంటి వద్దకే సేవలు: వృద్ధులు,ఆసుపత్రులకు వెళ్లలేని రోగుల కోసం ఈ సంచార వాహనాలు నేరుగా గ్రామాల కేంద్రాల్లోకి వచ్చి సేవలు అందిస్తాయి.జూలపల్లి మండలంలోని గ్రామాల్లో మొబైల్ ఎక్స్ రే క్యాంప్ వివరాలు: జూలపల్లి జి పి: 10/08/2026, 11/08/2026 (2 రోజులు) వడ్కాపూర్ జి.పి.: 12/08/2026, 13/08/2026. (2 రోజులు) తేలుకుంట జి.పి.: 14/08/2026, 17/08/2026 (4 రోజులు) పెద్దాపూర్ జి.పి.: 18/08/2026, 19/08/2026 (2 రోజులు) కాచాపూర్ జి .పి.: 20/08/2026, 21/08/2026 (2రోజులు) కుమ్మరికుంట జి.పి.: 22/08/2026, 24/08/2026. (2రోజులు) సోమవారం,మంగళవారం రోజున జూలపల్లి గ్రామ పంచాయతీ వద్ద మొబైల్ ఎక్స్ రే క్యాంప్ నిర్వహిస్తున్నాము.అదేవిధంగా పైన సూచించిన తేదీల్లో ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో ఈ మొబైల్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించబడతాయి..ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజలు సహకరించి ఈ ఎక్స్ రే క్యాంప్ లను విజయవంతం చేయగలరు.

హర్ ఘర్ తిరంగాలో జాతీయ జెండా ఆవిష్కరణ

ఓదెల,ప్రభాతవార్త:

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర శాఖల పిలుపు మేరకు ఓదెల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడిలో దేశభక్తి, జాతీయతా భావాన్ని మరింత బలోపేతం చేయడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమైక్యత, సమగ్రత,సార్వభౌమత్వాన్ని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడంతో పాటు జాతీయ జెండాకు గౌరవం ఇవ్వడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తీర్థాల కుమారస్వామి, హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ పుల్లూరి పృథ్వీరాజ్, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, ఉపాధ్యక్షులు పోలోజు శ్రీహరి, కుక్కల మహేందర్, బూత్ అధ్యక్షులు వంగరి చందు, కొక్కుల శ్రీకాంత్, ఎంబడి రాజు, కొండపాక నరసింహాచారి, తొట్ల సతీష్, అది సతీష్, తోడి రాజేందర్, ఎరవెల్లి అనిల్ రావు, లింగాల గోపాల్ రెడ్డి, పిట్టల మహేష్, చైతన్య ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర,ప్రభాతవార్త:

గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కొత్త జైపాల్ రెడ్డి దీక్ష శిబిరంలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ..నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటిస్తానని ఎన్నికల సమయంలో చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో నారాయణపూర్‌కు వచ్చి.. ఈ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటిస్తానని ఆంజనేయ దేవుని సాక్షిగా దేవుడి మీద ఒట్టు పెట్టి మరీ చెప్పి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదు. రెండు నెలలు, మూడు నెలలు టైం కావాలని చెప్పినా ప్రజలు అర్థం చేసుకుంటారు. కానీ హామీపై స్పష్టత ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు అని అన్నారు.ముంపు గ్రామం కోసం ప్రశ్నిస్తున్న ప్రజలను బెదిరించడం, అక్రమ కేసులు పెట్టడం, జైలుకు పంపించడం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో ప్రతి ఇంటి దగ్గర పోలీసులను పెట్టి ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. సర్వేకు సంబంధించిన అంశంలో అక్కడ లేని వారిపైనా కేసులు పెట్టడం దారుణమన్నారు.మా ప్రజలను నేను కన్నబిడ్డలాగా, నా తల్లిదండ్రుల్లాగా చూసుకున్నా. ఈ గ్రామ ప్రజలు ఏం



అన్యాయం చేశారు? నిన్ను నమ్మి ఓట్లు వేసి గెలిపించినందుకేనా ఇంతమందిని గోస పెడుతున్నావ్.. కేసులు పెడుతున్నావ్? అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే అంటే ప్రజలను బెదిరించడం, కేసులు పెట్టడం కాదని..ప్రజలకు ధైర్యం ఇవ్వాల్సిన బాధ్యత ఉంటుందని అన్నారు. నారాయణపూర్ తో పాటు మంగపేట, చెర్లపల్లి, ఇస్తారిపల్లి గ్రామాల సమస్యను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నారాయణపూర్‌తో పాటు నాలుగు గ్రామాలను ముంపు గ్రామాలుగా ప్రకటిస్తామని స్పష్టంగా చెప్పు. ప్రజల కన్నీళ్లు, గోస ఊరికే పోవు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని నారాయణపూర్ గ్రామ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని సుంకె రవిశంకర్ అన్నారు.

ఆసరా పెన్షన్లను రుణ ఖాతాలకు మళ్లిస్తున్న బ్యాంకర్లు

- కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదు
- తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలి
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్

చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రభుత్వం వృద్ధులు,వికలాంగులు, వితంతువులకు జీవనభృతి గా అందిస్తున్న ఆసరా పెన్షన్లను నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ రుణాలు, ఇతర రుణ ఖాతాల్లో జమ చేస్తున్న బ్యాంకు అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.కరీంనగర్ జిల్లా ఆర్నకొండ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆసరా పెన్షన్ మొత్తాలను లబ్ధిదారుల రుణ ఖాతాలకు మళ్లిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంపై సంబంధిత బ్యాంకు మేనేజర్‌పై విచారణ జరిపి,బాధ్యులుగా తేలితే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసరా పెన్షన్లు లబ్ధిదారుల జీవనభృతికి ఉద్దేశించినవని, వాటిని ఎలాంటి రుణ బకాయిలకు మళ్లించకూడదని ప్రభుత్వ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ కూడా లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, జిల్లాలోని కొన్ని



బ్యాంకుల్లో ఆసరా పెన్షన్ మొత్తాలను రుణ ఖాతాలకు మళ్లిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన అన్నారు.ఈ ఆరోపణలపై జిల్లా కలెక్టర్ విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన బ్యాంకు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఆసరా పెన్షన్లను రుణ ఖాతాల్లోకి మళ్లిస్తున్నట్లయితే బ్యాంకుల ఆడిటింగ్ అధికారులు ఈ విషయాన్ని ఎందుకు గుర్తించడం లేదని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినప్పటికీ, లీడ్ బ్యాంక్ మేనేజర్ స్థాయిలో తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారుల నిరక్ష్యం, నిబంధనల ఉల్లంఘన కారణంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తమకు అందాల్సిన జీవన భృతిని పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.తక్షణమే కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని జిల్లావ్యాప్తంగా ఆసరా పెన్షన్ల మళ్లింపుపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన బ్యాంకు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు, లబ్ధిదారులకు రావాల్సిన పెన్షన్ మొత్తాలను వారి ఖాతాల్లో జమ చేయించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రీయ పతంగ్ డిజైన్ పోటీ

రామడుగు, ప్రభాతవార్త :



అఖిల భారత మహిళ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మేరా తుఝే సలాం రాష్ట్రీయ పతంగ్ డిజైన్ పోటీ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు మండలం లోని గోపాల్ రావుపేట్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ 79 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మీ గుర్తింపును ఉన్నత శిఖరాలకు ఎగరాలి అని మీ ఆలోచనలు, మీ పతంగి దారం మీ చేతుల్లో ఉంది ఆకాశమే హద్దుగా ,మీ ఊహలకు రెక్కలు ఇవ్వండి అని 15 నుండి 25 సంవత్సరాల వయస్సు గల అమ్మాయిలకు, యువతులకు పిలుపు ఇచ్చారు.అదేవిధంగా గాలి పటాన్ని డిజైన్ చేసిన వారి వివరాలు అఖిల భారత మహిళా కాంగ్రెస్ కమిటీ కి పంపించడం జరుగుతుందన్నారు.ఈ పోటీలో గెలుపొందిన వారికి లక్షల రూపాయల్లో బహుమతులు అందజేస్తారన్నారు . ఈ కార్యక్రమంలో గోపాల్ రావుపేట్ వార్డ్ మెంబర్ నేరెళ్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

డబ్బుల విషయంలో దాడి మనస్తాపంతో ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బండెల రమేష్ రావాల్సిన డబ్బుల విషయంలో జరిగిన గొడవ,దాడి కారణంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గతంలో గడ్డం గంగారెడ్డి వద్ద డ్రైవర్‌గా పనిచేయగా, తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వక పోవడంతో గంగారెడ్డిని దూషించాడు.దీంతో కోపం పెంచుకున్న గంగారెడ్డి మరో వ్యక్తితో కలిసి రమేష్ ఇంటికి వచ్చి అతనిపై దాడికి పాల్పడ్డాడు.ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన రమేష్ ఆదివారం సాయంత్రం తన ఇంట్లో ఉరివేసుకొని ప్రాణాలు విడిచాడు.మృతుని భార్య బండెల మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించారు.

ఉప సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

మల్యాల,ప్రభాతవార్త:

మల్యాల మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, ముత్యంపేట గ్రామ ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా, సోమవారం ముత్యం రెడ్డి కుటుంబ సభ్యులను ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ పరామర్శించి సానుభూతి తెలిపారు, కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేశం, కార్యదర్శి రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు లు ముత్యాల స్వామి, స్థానిక సర్పంచ్ ఆదిరెడ్డి తోపాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



తనకు పాఠాలు నేర్పిన గురువుకు తాను రచించిన పుస్తకాన్ని అంకితం ఇచ్చిన పూర్వ విద్యార్థి

చొప్పదండి,ప్రభాతవార్త:



కోట లక్ష్మణ్ రచించిన చదువుల చిలకమ్మ పుస్తకం ఆవిష్కరణ సోమవారం ఘనంగా జరిగింది. కోట లక్ష్మణ్ రచించిన చదువుల చిలకమ్మ పుస్తకాన్ని తన చిన్ననాటి గురువు అయిన చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన వెంకట రంగయ్య కు అంకితం ఇచ్చారు. చదువుల చిలకమ్మ ఉపాధ్యాయ వృత్తికి సంబంధించిన పుస్తకం. సభ అధ్యక్షులుగా డా. వైరాగ్యం ప్రభాకర్,విశిష్ట అతిథి సాధనాల వెంకటస్వామి నాయుడు, ఆత్మీయ అతిథి నంది శ్రీనివాస్, గౌరవ అతిథి ఎర్రం రాజా రెడ్డి, ప్రధాన వక్త స్తంభంకాడి గంగాధర్ పాల్గొన్నారు ఉపాధ్యాయ వృత్తిలో మూస బోధన పద్ధతి ద్వారా కాకుండా కృత్యాధారంగా బోధించడం ఈ నవల యొక్క ప్రధాన ఉద్దేశమని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మెయిన్ రోడ్డుకు మరమ్మత్తు పనులు చేసిన పాలకవర్గం

రామడుగు, ప్రభాతవార్త:



మండల కేంద్రం మెయిన్ రోడ్డు పై గుంతల సమస్యలు వలన వాహనదారులు,ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో సోమవారం నాడు రామడుగు గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ మహమ్మద్ మొహీజ్,ఉప సర్పంచ్ పెందోటా రాజు, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు పై గల గుంతలను కంకర, సిమెంట్ మిశ్రమాలతో తాత్కాలిక మరమత్తులు చెపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ మరమ్మత్తుల వలన వాహనదారులు,ప్రజల కు ఇబ్బందులనుండి కొంత ఉపశ మనం కలుగుతుందన్నారు.ఇట్టి కార్యక్రమంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహమ్మద్ మొహీజ్, ఉప సర్పంచ్ పెందోట రాజు పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్,కర్నె శ్రీలత శ్రీనివాస్, ఆరీఫ్,చంద అనిల్,సామంతుల సుజాత తిరుపతి, మామిడి శ్రావణ్,సిరికొండ పల్లవి సాయితేజ, మ్యాదారం అర్చన అనిల్, నీలం అరుణ లక్ష్మణ్,రాగం స్వప్న రవి,కారుపాకల నరేష్,మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మల్యాల మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా రాజేందర్

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల రాజేందర్ ఎన్నికయ్యారు. సోమవారం మల్యాల లోని పద్మశాలి కళ్యాణ మండపంలో మండల శాఖ అధ్యక్షులు ముల్క మల్లయ్య ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యవర్గం లో ఖాళీగా ఉన్న ప్రధాన కార్యదర్శి స్థానంలో రాజేందర్ ను నియమించారు, ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, మండలంలో పద్మశాలి సంఘం అభివృద్ధికి, ఐక్యతకు కృషి చేస్తానన్నారు.

హన్మాజిపేట క్రీడాకారులకు ఖిల్లా కావాలి

- యువతలో క్రీడాప్రతిభను ప్రోత్సహించాలి
డాక్టర్ చెన్నమనేని దీప వికాస్

వేములవాడ రూరల్,ప్రభాతవార్త:





వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట గ్రామంలోని క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో కూడిన క్రీడా వేదికను ఏర్పాటు చేసి, వారి ప్రతిభను ప్రోత్సహించాలని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని దీప వికాస్ అన్నారు. క్రీడాకారులకు అవసరమైన వసతులు కల్పించి హన్మాజిపేటను క్రీడా ఖిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రతిమ ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సోమవారం డాక్టర్ చెన్నమనేని దీప వికాస్ ప్రారంభించారు. ప్రజలు నిత్యం వ్యాయామం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకునేలా ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దీప వికాస్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు అడుగులు వేస్తే శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. హన్మాజిపేటలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించి, గ్రామానికి క్రీడా ఖిల్లా తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. యువతతో పాటు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో భాగంగా ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రతిమ ఫౌండేషన్ కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హన్మాజిపేట సర్పంచ్ జంకె మధు, వార్డు సభ్యులు, బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్, బొల్లారం సర్పంచ్ సండేసారి సౌజన్య మల్లికార్జున్, ధర్మారం సర్పంచ్ మిరియాల్కర్ బాలాజీ, మర్రిపల్లి సర్పంచ్ ప్రణీత్, రుద్రవరం సర్పంచ్ ఉరడి సునీత రాజిరెడ్డి, ఫాజుల్‌నగర్ ఉపసర్పంచ్ పోగుల రాకేష్, నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, అచ్చన్నపేట ఉపసర్పంచ్ దాని తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్ రేగుల శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి, ఫోనెచెట్టి రాకేష్, చందుర్తి మండల అధ్యక్షుడు ముకిలే విజేందర్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్, వేములవాడ మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, రూరల్ ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, వనపర్తి పరశురాములు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారుల నుంచి డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరు అరెస్ట్

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వేములవాడ, ప్రభాతవార్త:



వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని, వారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఒక ప్రకటనలో తెలిపారు. బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేసిన వేములవాడకు చెందిన దండు వినోద్, పెద్దిగారి అమరగొండ అజయ్‌లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. వీరిద్దరు వ్యాపారం నిర్వహించే వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని, వారిని బెదిరించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారని, అందులో భాగంగా వేములవాడ పరిధిలోని అగ్రహారం శివారులో స్టోన్ క్రషర్ నిర్వహిస్తున్న నీలం గురవయ్యను లక్ష్యంగా చేసుకొని ఈ నెల 9న దండు వినోద్ తన ముబైల్ ఫోన్ నుంచి ఫోన్ చేసి, క్రషర్‌కు సంబంధించిన లైసెన్స్, భూమికి సంబంధించిన విషయాలపై అసత్యప్రచారం చేస్తామని ఫోన్ ద్వారా బెదిరించగా, గురవయ్య అగ్రహారం ప్రాంతానికి రాగా, నిందితులు ఇద్దరూ అతడిని అగ్రహారం గుట్టల వద్దకు తీసుకెళ్లి, అతని క్రషర్, వ్యాపారానికి సంబంధించి అసత్య ప్రచారం చేయకుండా ఉండేందుకు 20లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేగా, దీంతో బాధితుడు 50వేల నగదు ఇచ్చాడని తెలిపారు. అదేవిధంగా వేములవాడకు చెందిన బండ మల్లేశం అనే రైస్ మిల్లర్‌ను కూడా బెదిరించి 10 లక్షలు డిమాండ్ చేశారని తెలిపారు. దీతో బాధితులు నిందితులను సాయి నగర్‌లో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 50వేల గదును, రెండు ముబైల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యక్తులు బెదిరింపులకు పాల్పడటం, డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్మీ అధికారి పెరుక రాజుకు డాక్టరేట్

చందుర్తి,ప్రభాతవార్త:



ప్రముఖకవి, రచయిత, సాహిత్య అభిమాని. అనువాదకుడు, బహు భాషా కోవిదుడు, భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ అధికారి డా. పెరుక రాజు కు మరో అరుదైన గౌరవం లభించింది.సాహిత్యం, అనువాదం, నైతిక విలువల పరిరక్షణ, మానవతా సేవా రంగాల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ ఇటీవల జీవితకాల సభ్యత్వాన్ని ప్రదానం చేసింది.అదేవిధంగా, సంగీతం. కళల విశ్వవిద్యాలయం ఎన్‌బిఆర్ ఆధ్వర్యంలో సోమవారం ఫరీదాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సాహిత్యం, అనువాద రంగాల్లో ఆయన చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ప్రముఖ పౌరులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఆంగ్ల సాహిత్యంలో స్నాతకోత్తర పట్టాతో పాటు పీహెచ్‌డీ, మూడు గౌరవ డాక్టరేట్‌లను పొందిన డా. పెరుక రాజు వివిధ భాషల్లో 15 గ్రంథాలను రచించారు. కవిత్వం, కథాసాహిత్యం, సాహిత్య విమర్శ, అనువాద రంగాల్లో ఆయన విశేష సేవలందిస్తున్నారు. దేశభక్తి, మానవీయ విలువలు, సామాజిక న్యాయం, జాతీయ సమైక్యత ఆయన రచనల్లో ప్రధానంగా ప్రతిధ్వనిస్తాయి. రాజు ఖిమై గిఫ్ట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడిగా విద్య, సేవ, మానవతా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తూ,"ప్రోత్సాహమే గొప్ప బహుమతి" అనే సందేశంతో ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సైనికుడిగా, సాహితీవేత్తగా, అనువాదకుడిగా, మానవతావాదిగా డా. పెరుక రాజు అందిస్తున్న బహుముఖ సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. డాక్టరేట్ పొందిన రాజును స్వగ్రామం నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ మరాటి మల్లిక్. గ్రామ పాలకవర్గ సభ్యులు అభినందించారు.

గుండెపోటుతో రిటైర్డ్ ఎస్సై సగ్గు బిక్షపతి మృతి

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణానికి చెందిన సగ్గు బిక్షపతి పోలీస్ డిపార్ట్‌మెంట్లో పనిచేస్తూ ఎస్సైగా ఇటీవల పదవీ విరమణ పొందారు. పదవి విరమణ తర్వాత వేములవాడ లో నివాసం ఉంటున్నాడు. కాగా సోమవారం ఉదయం గుండెలో నొప్పి రాగా స్థానిక ఆసుపత్రిలో స్వల్ప చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండ గా తిరిగి సాయంత్రం మరోసారి గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, కొడుకు కూతురు ఉన్నారు.



భీమన్నను దర్శించుకున్న సింగర్ మంగ్లీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని గాయని సత్యవతి రాథోడ్(మంగ్లీ) సోమవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు మంగ్లీకి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామి అమ్మవార్ల శేషవస్త్రంతోపాటు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటోకాల్ పర్యవేక్షకులు పేరుక శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు తదితరులున్నారు.

తనిఖీ కేంద్రం తెరిచేదెప్పుడో

బోయిన్ పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండలం లోని వెంకట్‌రావు పల్లి అంతర్ రాష్ట్ర ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రం ఎప్పుడు కార్యాలయం నడవడంలేదు అని పలువురు ఆరోపించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించవలసిన తనిఖీ కేంద్రం నిర్వాహకుడు రాకుండా ఉండడంవల్ల దళారులకు లాభం చేకూర్తుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి నిర్వాహకుడు తనిఖీ కేంద్రం నిర్వహణకు సమయం ఇవ్వకుండా వ్యక్తిగత పనులకి సమయం కేటాయించడంతో ఇలా జరుగుతుందని పలువురు ఆరోపించారు. తక్షణమే తనకి కేంద్రం నిర్వాహకుడిని విధులనుండి తొలగించి సస్పెండ్ చేయాలని పలువురు కోరారు.

ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ జన్మదిన వేడుకలు

బోయిన్ పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండల కేంద్రం లో బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి చైర్మన్ బోయిని ఎల్లేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మరెన్నో శిఖరాల కు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, సర్పంచ్ నల్ల మోహన్, ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, వార్డు సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మిగల్ల గోపాల్,నాయకులు కొలుపుల ప్రవీణ్,నాగేష్, శ్రీధర్,తిరుపతి, సాయి,తదితరులు పాల్గొన్నారు.

మత్తు కోసం అడ్డదారిలో మంథని యువత

మెడికల్ షాపులే టార్గెట్ టాబ్లెట్లు ఇంజక్షన్లతో మత్తు ఎక్కించుకుంటున్న వైనం

మంథని ప్రభాతవార్త:

మంథని ప్రాంతంలో యువత మత్తు కోసం కొత్త పుంతలు తొక్కుతున్నారు. గంజాయి మత్తుకు అలవాటు పడ్డ యువత ఈ ప్రాంతంలో గ్రూపులుగా ఏర్పడి వివిధ ప్రాంతాల నుండి రహస్యంగా గంజాయిని సేకరించి దాన్ని సేవిస్తూ మత్తుకు బానిసలుగా మారుతున్నారు . ఇటీవల కాలంలో పోలీసులు గంజాయి పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో గంజాయి సేవించే వారికి గంజాయి అందుబాటులో లేకుండా పోయింది. దీంతో గంజాయి దొరకక మత్తు లేక యువత పెడదారులు తొక్కుతున్నారు. దీనిలో భాగంగానే మత్తుకు అలవాటు పడ్డ యువత ఎలాగైనా తమకు మత్తు కావాలని ఉద్దేశంతో వారు మెడికల్ షాపులను టార్గెట్ చేసుకున్నారు. మెడికల్ షాపుల్లో వివిధ రకాల టాబ్లెట్లను కొనుగోలు చేసి వాటిని పౌడర్ గా మార్చి సిరంజిల ద్వారా ఒకరికి ఎక్కించుకుంటూ మత్తుకు లోనవుతున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి మత్తుకు బానిసైన యువతను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గంజాయి కి ప్రత్యామ్నాయంగా మెడికల్ షాపులోని కొన్ని రకాల ట్యాబ్లెట్లను ఎంచుకొని పౌడర్ చేసి దానిని నీటిలో కలుపుకొని ఇంజక్షన్ల ద్వారా శరీరంలోకి



ఎక్కించుకుంటున్న వైనం వెలుగులోకి రావడంతో పోలీసులు అవాక్కయ్యారు. గంజాయిని కంట్రోల్ చేయడంతో మత్తుకు బానిస అయినా యువకులు ఇలాంటి వాటికి బానిసలు కావడంతో పోలీసులు మంథని ప్రాంతంలోని మెడికల్ షాప్ యజమానులకు సిరంజుల ద్వారా మత్తును ఎక్కించుకుంటున్న యువతకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎవరికి టాబ్లెట్లు ఇవ్వకూడదని ఒకవేళ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తుకు సంబంధించిన టాబ్లెట్లను అడిగే వారి వివరాలు సేకరించి పోలీసులకు ఇవ్వాలని వారు సూచించారు. గంజాయి రవాణా కాకుండా యువతకు చేరకుండా జాగ్రత్తపడ్డ పోలీసులకు కొత్త రకం మత్తును యువత సేవించడంతో పోలీసులు మరింత నిఘా పెంచారు. మంథని పట్టణంతో పాటు శివారు ప్రాంతాల్లో యువత ఎక్కువగా మత్తు సేవించే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని సమాచారం అందుకున్న పోలీసులు మంథని పట్టణంలోని వివిధ చెరువుల వద్ద, పట్టణ శివారు ప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. మత్తుకు బానిసై జీవితాన్ని చిత్తు చేసుకోవద్దు



గోదావరిఖని ఏసిపి రమేష్ మంథని ప్రాంతానికి చెందిన యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని ముఖ్యంగా మత్తుకు బానిసగా మారి వారి భవిష్యత్తును చిత్తు చేసుకోవద్దని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ యువతకు సూచించారు. మంథని ప్రాంతంలో గంజాయి రవాణా డ్రగ్స్ మొదలైన వాటి పైన పోలీసులు ప్రత్యేక నిఘా పెంచారని తెలిపారు. యువత చెడు దారిలోకి వెళ్లకుండా తమ వంతుగా యువతకు కౌన్సిలింగ్ ఇస్తూ వారి భవిష్యత్తుకు చేయూతనందిస్తున్నామని అన్నారు. చెడు వ్యసనాలకు బానిస అయిన వారికి వారి తల్లిదండ్రులు వారిని సన్మార్గంలో తీసుకువచ్చే విధంగా కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు సేవిస్తూ పోలీసులకు పట్టుపడితే వారికి చట్టపరంగా శిక్షలు విధించడం జరుగుతుందని దీనితో వారి భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం యువత కోసం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మంథని వార్త



జయంతి ఉత్సవాలకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆహ్వాన పత్రాన్ని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సోమవారం అందజేశారు. కమాన్ పూర్" మండల కేంద్రంలో "స్వయం భూ "గా వెలిసిన ఆదివరాహస్వామి క్షేత్రంలో శ్రావణ మాసంలో ఈ నెల 23 నుండి 26 వరకు జరగనున్న "జయంతోత్స వాలకు " హాజరు కావాలని కోరుతూ.. రాష్ట్ర ఐ. టీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు కమాన్ పూర్ ఆదివరాహస్వామి దేవస్థానం తరుపున గౌరప్రదంగా ఆహ్వానిస్తూ.. ఆహ్వాన పత్రాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో గల స్వగృహంలో అందజేశారు.ఈ ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో ఆలయ చైర్మన్ దామోదర్ తో పాటు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొసన కాంతారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులు తో పాటు డైరెక్టర్లు తీగల రాజయ్య తోపాటు ఇనగంటి చిన్నారావు, బోనాల సత్యం, దాసు ఉన్నారు.

రైతు వ్యవసాయ కార్మిక సంఘం జైలు భరో

మంథని రూరల్ ప్రభాతవార్త:

సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక సంఘం ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మంథని పట్టణంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో అరగంట పాటు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు . రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులను బూడిద గణేష్,ఆర్ల సందీప్, వనజారాణి లను మంథని పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు రైతులకు వ్యవసాయ కూలీలకు నష్టం చేసే విధానాలు తీసుకురావడం జరిగిందని అన్నారు. భారతదేశ స్వతంత్ర క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ బరో కార్యక్రమం నిర్వహించి కార్మికులు కష్టజీవులు రోడ్డెక్కి తమ సమస్యల పరిష్కారం కోరుతూ కదం తొక్కడం జరుగుతుందన్నారు. స్వతంత్ర ఉద్యమ పోరాట స్ఫూర్తిగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ నాలుగు లేబర్ కోడ్లను ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా కొనసాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించి వి బి జిరాంజీ పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ నిరు పేదలకు తీరని అన్యాయం చేశారన్నారు. అంతేకాకుండా విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి పేద ప్రజల పైన విద్యుత్ భారాలు వేస్తూ రైతుల స్మార్ట్ మీటర్ల పేరుతో ఉచిత కరెంటు పథకానికి స్వస్తి పలికే ప్రయత్నం చేస్తుందని అలాగే విత్తన చట్టాన్ని తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అంత్యోదయ పథకం ద్వారా నిరుపేద కుటుంబానికి 35 కేజీల బియ్యాన్ని లేదా గోధుమలు ఇచ్చే విధానాన్ని రద్దుచేసి ఒక్కో మనిషికి 7 కేజీల మాత్రమే ఇవ్వాలని ఆహార భద్రత చట్టాలను చట్టాన్ని కూడా సవరణలు తీసుకొస్తున్నారని అన్నారు ఇప్పటికైనా



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిచి కార్మిక రైతు వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలని లేదంటే లేనిపక్షంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు డి కొమురయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల సురేష్, జిల్లా నాయకులు బాబు రవి, ఉప్పు రమేష్ ,సిఐటియు నాయకులు కుమార్, పాషా, సిఐటియు నాయకురాళ్లు సులోచన శ్యామల, సుగుణ, శోభ, హరిత, మున్సిపల్ కార్మిక నాయకులు చందు గట్టయ్య, బూడిద అశోక్ ,మల్లేష్, ఎస్ఎఫ్ఐ మంథని మండల అధ్యక్షులు బండెల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెల తాడు చోరీ

ముత్తారం, ప్రభాతవార్త:



ఇంటి బయట నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో నుంచి గుర్తు తెలియని దుండగులు పుస్తెల తాడు చోరీ చేసిన ఘటన ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బర్ల మొగిలి తల్లి వృద్ధురాలైన బర్ల లక్ష్మి సోమవారం ఇంటి బయట నిద్రిస్తుండగా, బర్ల మొగిలి ఆయన భార్యతో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అటుగా వచ్చిన గుర్తు తెలియని దుండగులు ఇంటి గడి పెట్టి బయట నిద్రిస్తున్న లక్ష్మి మెడలో నుంచి 2 తులాల పుస్తెల తాడును లాక్కొని వెళ్లారు. మంథని సిఐ బుద్ధె స్వామి, ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్‌లకు బర్ల మొగిలి సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్ తెలిపారు.

ఆర్ జి 2 జిఎం ను సన్మానం



రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్.జి 2 ఏరియా జియంగా పదవీబాధ్యతలు చేపట్టిన లక్ష్మిపతిగౌడ్ ను ఆర్ జీ 3 ఏపిఎ ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం లక్ష్మీపతి గౌడ్ కు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శులు గడ్డం తిరుపతి, ఎల్లంకి రామారావు అడ్వైసర్ జక్కుల దామోదర్ రావు బ్రాంచ్ కార్యదర్శి శ్రీనివాస్ రావు, రెసిడెన్సియల్ కమిటీ సభ్యులు బుద్దే సదానందం వర్క్మెన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఓసిపి 1పిట్ సెక్రటరీ ప్రవీణ్ రెడ్డి, కిషన్ రెడ్డి,చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

రామగిరి ప్రభాతవార్త

పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకే శ్రీ సత్య సాయి బాలవికాస్ తరగతులు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ నూక రమేష్ అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల బస్టాండ్ సమీపంలోని ఖిసాయి నిలయంఖిలో శ్రీ సత్య సాయి బాలవికాస్ ప్రత్యేక తరగతి సోమవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గత ఐదారు నెలలుగా ప్రతి ఆదివారం మరియు సెలవు



దినాల్లో పదో తరగతి లోపు విద్యార్థుల కోసం ఈ ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక తరగతికి మంచిర్యాల అభ్యాస స్కూల్ ఉపాధ్యాయురాలు మోనిక, వాణిలు హాజరై ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రార్థనలు, సుభాషితాలు, భజనలు మరియు నీతి కథల ద్వారా సమాజంలో మెలగాల్సిన పద్ధతులు, సంస్కారాలు మరియు నైతిక విలువలను బోధించారు. అనంతరం పిల్లల మానసిక వికాసం కోసం నిర్వహించిన ఖికోఆర్డినేషన్ బిల్డింగ్ఖి ఆటల పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు భవిష్యత్తులో కూడా ప్రతి ఆదివారం ఈ బాలవికాస్ తరగతులు నిరం తరాయంగా కొనసాగు తాయని స్థానిక తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పిల్లలతో పాటు చుట్టుపక్కల ఇతర పిల్లలను కూడా ఈ తరగతులకు పంపించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రశంసా పత్రం అందుకున్న సత్యాచార్యులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

శృంగేరి శారదా పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 7, 8, 9, 10 తేదీలలో తెలుగు సాహిత్యంలో పద్య రచనపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచార్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పద్య రచన కార్యక్రమంలో శృంగేరి శారదా పీఠం వైభవం, విశిష్టతను ప్రతిబింబించేలా పద్యాలను రచించి తన సాహిత్య ప్రతిభను చాటుకున్నారు.ఆయన రచించిన పద్యాలను నిర్వాహకులు అభినందించారు. సాహిత్యంపై తనకున్న ఆసక్తి, ప్రతిభను చాటుకున్న సత్యాచార్యులకు శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామివారు ఆశీస్సులు అందించి అభినందించారు. అనంతరం వారి చేతుల మీదుగా సత్యాచార్యులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సాహిత్యాభిమానులు, పలువురు ప్రముఖులు సత్యాచార్యులను



అభినందిస్తూ, తెలుగు సాహిత్య రంగంలో మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని బీంరాజుపల్లి గ్రామానికి చెందిన సింగారపు లచ్చయ్య గత నెలలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న లచ్చయ్య మృతి తో నలుగురు పిల్లలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవకులు ఎన్ ఆర్ ఐ ఎడమల భోజేందర్ రెడ్డి బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి, తన వంతు సహాయంగా సోమవారం కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు సహకార్ అందించటానికి ఎల్లప్పుడూ ముందుంటానని భోజేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో శంకరావుపేట



ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, యువ నాయకుడు ఆవారి చందు, బొలిశెట్టి లక్ష్మణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొమ్మెన కుమార్, తిరుపతి రెడ్డి, మహేష్, రూపేష్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో దప్పుల అశోక్

చందుర్తి ,ప్రభాతవార్త:

చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్ ను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.గత కొన్ని నెలలుగా వృద్ధాశ్రమంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఆయన స్వగ్రామం లింగంపేటకు వెళ్లి తనపై కేసు నమోదయిందని పోలీసు వాహనంలో చందుర్తి పోలీస్ స్టేషన్ కి తరలించారు. సమాచారం అందుకున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోలీస్ స్టేషన్ కి చేరుకొని అశోక్ మద్దతుగా నిలిచి,పోలీసుల వ్యవహరిస్తున్న తీరును ఖండించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న తనపై,ట్రస్టు సభ్యుడు దయ్యాల కమలాకర్ పై అక్రమ కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని.పోలీసుల నిఘా నీడలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.తనపై కక్ష సాధింపులో భాగంగానే తాను స్థాపించిన చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘ స్థలం లో కార్యాలయం ఎదురుగా సబ్ స్టేషన్



నిర్మాణాన్ని చేపడుతున్నారని ఆరోపించారు.తమకు ఉద్యమాలు కొత్త కాదని, శాంతియుత మార్గంలో నిరసన తెలిపిన తమపై,వృద్ధులైన ట్రస్టు సభ్యులపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ఆరోపించారు.తమ ఐక్యతను విచ్ఛిన్నం చేయడమే కాక తమపై కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమిస్తున్న నాయకులను ప్రజా క్షేత్రంలో నిలదీసి తమ ట్రస్ట్ భూమిని కాపాడుకోవడం కోసం పోరాడుతామని డిమాండ్ చేశారు.

అత్యవసర సమయంలో రక్తదానం

ధర్మపురి,ప్రభాతవార్త.

జగిత్యాలలోని ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పసుల అరుణకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో ధర్మపురి మండలం, దోనూరు గ్రామానికి చెందిన జొన్నల విజయ్ కుమార్ స్పందించి రక్తదానం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంత కుమారి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏదైనా ఒక మంచి పని చేయాలని భావించి, రక్తదానం చేసినట్టు విజయ్ కుమార్ పేర్కొన్నారు.



ఉప సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, ముత్యంపేట గ్రామ ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా, సోమవారం ముత్యం రెడ్డి కుటుంబ సభ్యులను ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ పరామర్శించి సానుభూతి తెలిపారు, కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేశం, కార్యదర్శి రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు లు ముత్యాల స్వామి, స్థానిక సర్పంచ్ ఆదిరెడ్డి తోపాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

తెలంగాణ సుభిక్షంగా ఉండాలి..

సాగర్‌లో మహా వరుణ యాగం..
సీఎం రేవంత్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా పూర్ణాహుతి

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని, ప్రతి రైతు ముఖంలో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని పేర్కొంటూ.. ప్రకృతి అనుగ్రహంతో రాష్ట్రంలో సాగునీటి కొరత లేకుండా, జలాశయాలు నిండి, రైతాంగానికి నీటి భరోసా కలగాలని ఆకాంక్షించారు. దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ నాగార్జునసాగర్‌లో కృష్ణానది తీరాన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా వరుణ యాగంలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. నదులు జలకళతో ఉప్పొంగాలని సీఎం ఆకాంక్షించారు.

ధర్మపురి వార్త

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:



బతికపల్లి గ్రామానికి చెందిన గాలిపెల్లి హనుమాన్లు నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి సోమవారం హనుమాన్లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం హనుమాన్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు తాటిపర్తి శోభారాణి,లింగాపూర్ సర్పంచ్ వీరేశం, నాయకులు తాటిపర్తి ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణ్, భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మడిగేల తిరుపతి, కముటం రాజమల్లు, పోచంపల్లి రవి, బాలుసాని రవిగౌడ్, ముంజ మధుకర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, అరుణ్, సత్తయ్య, మంద సతీష్, సుంకే అంజయ్య, సుంకే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నృసింహుడి సన్నిధిలో గాయని మంగ్లీ నాయక్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సినీ గాయని మంగ్లీ నాయక్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమె స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాన్ని అందజేశారు. అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను మంగ్లీ నాయక్‌కు అందజేశారు.

సైబర్ మోసాలపై అవగాహన

ధర్మపురి, ప్రభాతవార్త.



స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ ఆవరణలో సోమవారం సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎస్సై(2) రవీందర్ మాట్లాడుతూ సైబర్ మోసగాళ్లు ఆన్‌లైన్‌లో తక్షణ రుణాలు, ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడతారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డిజిటల్ అరెస్టు, ఏటీఎం కార్డుల మోసాల గురించి వివరిస్తూ, మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.అలాగే అజ్ఞాత వ్యక్తులకు వ్యక్తిగత, ఆర్థిక వివరాలు వెల్లడించవద్దని, అనుమానాస్పద సందేశాలు, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం అందించాలని తెలిపారు.

రసాభాసగా
డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ...

మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వాదం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: పుణ్యం ఒకరిది.. పురుషార్థం మరొకరిది..! అన్న చందంగా తయారైంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వ్యవహారం. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పునాదులు తవ్వి, ఇండ్లు నిర్మిస్తే.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి మరమ్మత్తులు చేసి కొత్త రంగులు అద్దింది. ఎవరికి వారే ఖిఇది మా ఘనతేఖి అంటూ క్రెడిట్ కొట్టేయడానికి పడుతున్న ఆరాటం అంతా ఇంతా కాదు. ఇండ్లు కట్టి ఇన్నేళ్లు గడుస్తున్నా.. కనీసం కరెంటు, నీళ్ల లాంటి మౌలిక సదుపాయాల ఊసే లేదు కానీ, ఖిమేమే గొప్ప అంటూ నాయకులు వేసుకుంటున్న డబ్బా మాత్రం ఓ రేంజ్‌లో మోగిపోతోంది. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందించేందుకు వచ్చిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య జరిగిన వాగ్వాదంతో సభ అర్ధాంతరంగా ముగిసింది. ముందుగా నూతన గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి దుస్తులు బహూకరించారు. అనంతరం కమలాపూర్, గూడూరు, మర్రిపల్లి గూడెం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఇండ్ల పంపిణీ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో నేతల మధ్య తీవ్ర మాటల యుద్ధం చోటుచేసుకుంది.

ఇందిరమ్మ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం.... మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....

హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలో మూడు గ్రామాలకు చెందిన 350 ఇండ్లను పంపిణీ చేయడానికి వచ్చాం అని, ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం అని, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజాపాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు నిరంతరం పాటుపడుతున్నాం అని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో కట్టిన సుమారు 35 వేల ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని, వారు అసంపూర్తిగా వదిలేసిన ఇండ్లను కూడా పూర్తి చేసి, కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ అందిస్తాం అని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రతి నియోజకవర్గానికి విడతల వారీగా ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, గత ప్రభుత్వం కొల్లగొట్టిన సంక్షేమ పథకాలను సైతం అమలు చేసి తీరుతాం అని అన్నారు. భవిష్యత్తులో ఇండ్లకు అన్ని మౌలిక వసతులు కల్పించి పంపిణీ చేస్తాం అన్నారు.

కేసీఆర్ చలవతోనే ఇండ్ల నిర్మాణం... పెండింగ్ పనులు పూర్తి చేయాలి... ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

కమలాపూర్ మండలంలో 342 ఇండ్లు, గూడూరు, మర్రిపల్లి గూడెంలలో 50 డబుల్ బెడ్ రూం ఇండ్లు గత కేసీఆర్ ప్రభుత్వం కట్టించినవే అని, పేదలకు ఇండ్లు ఇచ్చిన కేసీఆర్ కి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. (సభికులతో కేసీఆర్ కు చప్పట్లు కొట్టాలని కోరారు). హుజూరాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు అని, అసెంబ్లీలో కోరిన విధంగా, డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద పెండింగ్ లో ఉన్న మౌలిక సదుపాయాల పనులను తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. ఉప్పల్, అలాగే వీణవంక మండలంలోని చల్లూరు గ్రామాలను కొత్త మండలాలుగా ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వంలో 70 లక్షల వ్యయంతో మొదలుపెట్టిన బస్ స్టాండ్ పనులను పూర్తి చేయాలని అన్నారు. మీడియా మిత్రులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని, హుజూరాబాద్ పట్టణంలో 70 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇష్యూ చేసినప్పటికీ, ఒక వ్యక్తి వల్ల ఇబ్బంది కలుగుతోందని, దీనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.



రాజకీయాలకతీతంగా అభివృద్ధి... మంత్రి పొన్నం ప్రభాకర్...

పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసుకుందాం అని, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం అని పొన్నం తెలిపారు. సభలో క్రెడిట్ వార్... నిరాశతో వెనుదిరిగిన లబ్ధిదారులు... సభలో మంత్రులు, ఎమ్మెల్యే ప్రసంగాల మధ్య తీవ్రస్థాయిలో క్రెడిట్ వార్ నడిచింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జోక్యం చేసుకోవడంతో ఇద్దరి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. వేదిక పైనే నేతలు మాటల యుద్ధానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీనితో కార్యక్రమాన్ని అర్ధాంతరంగా ముగించారు. వేదికపై ఉన్న ఇద్దరు లబ్ధిదారులకు మాత్రమే తూతూమంత్రంగా పట్టాలు పంపిణీ చేసి మంత్రులు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఎన్నో ఆశలతో పట్టాలు తీసుకుందామని వచ్చిన లబ్ధిదారులు.. నేతల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కళ్ల ముందే నాయకులు గొడవ పడి వెళ్లిపోవడంతో, మిగిలిన లబ్ధిదారులంతా ప్రభుత్వ తీరును, నాయకుల ప్రవర్తనను విమర్శిస్తూ తీవ్ర నిరుత్సాహంతో ఇండ్లకు వెనుదిరిగారు.

డబుల్ బెడ్ రూమ్ పంపిణీ.... ఒక నిరాశజనక ఘట్టం...

"గత రెండున్నరేళ్లుగా హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల నిరుపేదల సొంతింటి కలను నిజం చేయాలన్న తపనతో అహర్నిశలు శ్రమించి, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను సైతం ఒప్పించి తీసుకొచ్చిన కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆశలపై... గూడూరులో జరిగిన పంపిణీ రసాభాస తీవ్రమైన నీళ్ల చల్లింది. ఎంతో మందికి గూడు కల్పించాలన్న ఆయన నిస్వార్థ కృషి, కమలాపూర్ మండల ప్రజల ఎదురుచూపులు ఇలా అర్ధాంతరంగా నిరాశతో ముగిసిపోవడం అత్యంత బాధాకరమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయినేని రాజేందర్ రెడ్డి, కుడా మాజీ ఛైర్మెన్ ఇనుగాల వెంకట్ రాం రెడ్డి, కమలాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తొటం ఝాన్సీ రాణి రవీందర్, హుజూరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి, స్వామి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సి పాలిటీ చైర్మన్ ప్రశాంత్ (దిలీప్), కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, గూడూరు గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్, కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్, కమలాపూర్ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్, చరణ్ పటేల్, కుమారస్వామి, రమేష్, ప్రభుత్వ అధికారులు, కమలాపూర్ మండల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల అధ్యక్షుడు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





ఎస్సీ సెల్‌ను బలోపేతం చేయాలి.

ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత : గ్రామస్థాయిలో ఎస్సీ సెల్‌ను బలోపేతం చేయాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ గార్డెన్స్ లోగల టీఎన్జీవో హాల్లో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడాల న్నారు. ప్రతి ఒక్కరూ ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ సెల్ నాయకులు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఎస్సీ సెల్ కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేట్ డాక్టర్ సిద్ధార్థ్ హితాంబ్రే తోపాటు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్, జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల అధ్యక్షులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే కవ్వం పల్లి కి ఘన స్వాగతం లభించింది. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సమావేశ స్థలి వరకు ర్యాలీ నిర్వహించారు.

కొండగట్టు అంజన్న సేవలో ప్రముఖ గాయని మంగ్లీ

ప్రత్యేక పూజలు.. మొక్కులు చెల్లింపు

మల్యాల, ఆగస్టు 10 (ప్రభాత వార్త): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ప్రముఖ జానపద, సినీ గాయని మంగ్లీ సోమవారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ సిబ్బంది, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా స్వామివారికి మొక్కులు చెల్లించుకుని, ఆలయంలో కొంత సేపు భక్తిశ్రద్ధలతో గడిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని అనుబంధ ఆలయాలను కూడా మంగ్లీ దర్శించుకున్నారు. అమ్మవారిని, శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంగ్లీకి ఆలయ విశిష్టత, స్వామివారి పూజా విధానాల గురించి వివరించారు. పూజల అనంతరం అర్చకులు ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు మంగ్లీని చూసేందుకు ఆసక్తి చూపారు. కొందరు అభిమానులు ఆమెతో ఫొటోలు దిగేందుకు ప్రయత్నించారు. కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందని మంగ్లీ పేర్కొన్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆమె వెంట వచ్చినవారు కూడా స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



మరణంలోనూ మహాదానం..

ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన గురువ య్య

కన్నుమూసినా.. కళ్లతో మరో ఇద్దరికి చూపు

విషాదంలోనూ నేత్రదానానికి ముందుకొచ్చిన కుటుంబం

ఓదెల, ప్రభాతవార్త: ఆయన కన్నుమూశారు.. కానీ ఆయన కళ్లు మాత్రం మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపనున్నాయి. కుటుంబ సభ్యులను విషాదంలో ముంచిన ఆయన మరణం.. చూపు కోసం ఎదురుచూస్తున్న ఇద్దరికి కొత్త ఆశను కల్పించింది. తాను లేకున్నా తన కళ్లతో మరికొందరి జీవితాలను వెలిగించాలన్న మహోన్నత ఆశయాన్ని ఆయన కుటుంబ సభ్యులు నెరవేర్చారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన గడ్డం గురువయ్య నేత్రదానం ఇప్పుడు మానవత్వానికి ప్రతీకగా నిలిచింది.అనారోగ్యంతో గడ్డం గురువయ్య మృతి చెందారు. కన్నతండ్రిని కోల్పోయిన బాధలో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్న సమయంలో.. నేత్రదానం చేయాలన్న ఆలోచన ముందుకొచ్చింది. సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షులు డాక్టర్ వేణు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. ఒక మనిషి మరణించిన తర్వాత కూడా అతడి కళ్ల ద్వారా చూపులేని వారికి వెలుగును అందించవచ్చని వివరించారు. వి షాదంలో ఉన్న కుటుంబం.. తమ బాధను పక్కనపెట్టి మానవతా దృక్పథంతో ఆలోచించింది. గురువయ్య కళ్లను దానం చేసేందుకు అంగీకరించింది. దీంతో మరణం అనంతరం కూడా గురువయ్య మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం లభించింది.



కన్నీటి మధ్య గొప్ప నిర్ణయం

ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన సమయంలో నేత్రదానానికి అంగీకరించడం అంత సులభమైన విషయం కాదు. అయినప్పటికీ గురువయ్య భార్య లక్ష్మి, కుమారుడు గడ్డం కుమార్, కోడలు సంధ్య, కుమార్తెలు సరోజన, శశికళ, పద్మ, శోభ, అల్లుళ్లు, మనుమలు తదితర కుటుంబ సభ్యులు ధైర్యంగా నిర్ణయం తీసుకున్నారు. ఆయన మన మధ్య లేకపోయినా.. ఆయన కళ్లతో మరో ఇద్దరు ఈ ప్రపంచాన్ని చూడగలిగితే అదే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అన్న భావనతో నేత్రదానానికి సమ్మతించారు.